POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 2

సంచిక 7

# బదర్
వార పత్రిక

The Weekly
BADAR
Qadian
TELUGU

వార్షిక చందా 300/-రూ॥

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

16 ఫిబ్రవరి2017, 18 జమాది ఉల్ అవ్వల్ 1438 హి.ఖ, 16 తబ్లీఘ్1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్ హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారము అందించుగాక! *(ఆమీన్)*

**ఏ సమాజం కోసం అల్లాహ్ తాలా అమరులు అబ్దుల్ లతీఫ్ గారి లాంటి సత్యవంతుడిని, సువార్తవాణి గల వారిని అవతరింపజేసెనో, ఏ సమాజం కోసం వారు అల్లాహ్ తాలాతో సమాచారం పొంది నా సత్యతకు సాక్ష్యమిచ్చి, ఈ మార్గంలోనే తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిరో ఆ సమాజం పై ఆరోపణలు చేయడం ఎంత దైవభక్తి అని అనిపించుకొనును. ఒక పావనుడు, విజ్ఞాన వంతుడు ఒక అసత్యవంతుని కోసం ఇంత అభిమానాన్ని ప్రదర్శిస్తూ ఈ విధముగా ఎందుకు చేయగలడు...........**

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

17) చిహ్నము: రాజ కుమారులు మౌల్వీ అబ్దుల్ లతీఫ్ అమరులు గారి దైవవాణి " ఈ వ్యక్తి సత్యవంతుడు మరియు మసీహ్ మౌవూద్ కూడ" వాటితో పాటు వరసగా వచ్చే సత్య స్వప్నాలు. అవన్నియు మౌల్వీ గారి విశ్వాసాన్ని ఎంత పటిష్టము చేసాయనగా, చివరికి వారు నా సత్య నిధర్శనము కోసం కాబూల్ నేలపై, కాబూల్ రాజు గారి ఆదేశానుసారం తమ ప్రాణాలను కూడ అర్పించారు. ఒకవేళ నీవు ఆ వ్యక్తి బైఅత్‌ను తిరస్కరించినచో నీకు పూర్వం కన్న ఎక్కువ గౌరవం లభిస్తుందని ఆ రాజు ఎన్నో సార్లు మౌల్వీ గారిపై ఒత్తిడి చేసెను. కాని వారు మాత్రం విశ్వాసంపై నా ప్రాణానికి ప్రాధాన్యత ఇవ్వలేనని, ఈ మార్గంలో దేవుని ప్రీతి కోసం ప్రాణాలు అర్పించడానికే నేను ప్రాదాన్యత నిచ్చెదనని ఖచ్చితముగా తెల్పెను, అప్పుడు ఆ రాజు వారిపై రాళ్లను రువ్వించిరి. అయినా కూడా వారు ఎంతటి విశ్వాసంను ప్రదర్శించినారనగా కనీసం ఒక్కసారి కూడ ఆ... అనే శబ్దం కూడ వారి నోటి నుండి వెలువడలేదు. ఈ విధముగా చివరికి వారు తమ ప్రాణాలను ఈ మార్గములో అర్పించిరి. 40 రోజుల వరకు వారి దేహం ఆ రాళ్లలోనే యున్నది. చివరికి అహ్మద్ డార్ అనే వారి ఒక శిష్యుడు వారి దేహాన్ని సమాది చేసెను. ఆ శిష్యుడిట్లు తెలిపెను: వారి సమాది నుండి నేటికి కస్తూరి సువాసన వస్తుంది. ఒకరు వారి ఒక వెంట్రుకను తెచ్చి నాకు ఇచ్చిరి. ఆ వెంట్రుక నుండి కూడ నేటికి సువాసన వస్తున్నది. దానిని మన బైతుద్దుఆలో ఒక మూలకు ఒక సీసలో భద్రపర్చడమైనది. దీనిని బట్టి తెలియునదేమనగా ఒకవేళ ఈ కార్యకలాపాలన్ని కేవలం ఒక మోసగాడివే అయినచో ఆ అమరునికి ఇంత సుదూరములో ఉన్నా కూడ నా సత్యతను గూర్చి దైవవాణీలు ఎందుకు అందినవి?. వరసగా ఎందుకు సత్య స్వప్నాలు వచ్చినవి?, వాస్తవానికి వారికి నా పేరు కూడ తెలియదు. కేవలం అల్లాహ్ తాలాయే పంజాబ్‌లో మసీహ్ మౌవూద్ జన్మించినాడని వారికి నా గూర్చి సమాచారం నందించెను. ఆ తరువాత వారు పంజాబ్‌ను గూర్చి సమాచారంను సేకరించిరి. అప్పుడు పంజాబ్ రాష్ట్రములో, గుర్దాస్ పూర్ జిల్లాలో , ఖాదియాన్ అనే ఒక మారు మూల గ్రామములో ఒక వ్యక్తి మసీహ్ మౌవూద్‌గా వాగ్దానము చేసినట్లు వారికి తెలియగానే వారు అన్నింటిని వదిలిపెట్టి నా వైపు పరుగిడిరి. సుమారు 2 నెలల వరకు నా వద్దనే యుండిరి. కాని తిరుగు ప్రయాణంలో దుష్ట గూఢచారుల వలన వారు బంధించబడిరి. బంధించిన తరువాత ఒక్కసారి మీ భార్య పిల్లలను పలకరించి రమ్మని అవకాశం ఇచ్చిరి. కాని వారు నా భార్య పిల్లలను కలువ వలసిన అవసరం లేదు, నేను వారిని అల్లాహ్‌కు అప్పగిస్తున్నానని సమాధానం ఇచ్చిరి. అప్పుడు వారిని గూర్చి రాళ్ళు రువ్వి ప్రాణము తీయమని కాబూల్ రాజు ఆదేశం జారి చేయగా నేను 40రోజుల కన్న ఎక్కువగా పార్థివ దేహంగా ఉండలేనని వారు తెల్పిరి. ఈ విషయం దైవ గ్రంథములో పేర్కొనట్లుగా విశ్వాసి మరణించిన తరువాత కొన్ని రోజులలో లేదా 40 రోజులలో ప్రాణం పోసుకొని ఆకాశం వైపు ఎగిరిపోవును అనే విషయం వైపు సంజ్ఞ చేయుచున్నది. ఈ విషయంలోనే మనకు మన వ్యతిరేకులకు హజ్రత్ ఈసా అలైహిస్సలాం ఆకాశపు పయణం గూర్చి నేటికి గొడవ జరుగుచూనే ఉన్నది. మేము దైవ గ్రంథానుసారం కేవలం వారి ఆత్మ మాత్రమే ఆకాశం వైపు వెళ్లినదని విశ్వసిస్తాము. కాని మా వ్యతిరేకులు దైవ గ్రంథాన్ని ధిక్కరిస్తూ, దైవాదేశము "**ఖుల్ సుబ్‌హాన రబ్బి హాల్ కుంతూ ఇల్లా బషరన్ రసూలా**" ను తమ కాళ్ల క్రింద నలిపివేస్తూ శరీరముతో సహా ఆకాశంపైకి వెళ్లినట్లు విశ్వసించెదరు. పైగా నాకే దజ్జాల్ అని నామకరణం చేసారు. కారణమేమిటని ప్రశ్నించగా 30 దజ్జాల్ ఆవిర్భవించునని వ్రాసి ఉన్నదని సమాధానము నిచ్చెదరు. ఒకవేళ 30 దజ్జాల్ ఆవిర్భవించవలసి యున్నచో ప్రతి దజ్జాల్ భిన్నముగా ఒక మసీహ్ కూడ ఉండవలసి వచ్చుననే విషయంను వారు ఆలోచించరు. దజ్జాల్ 30 ఆవిర్భవించినప్పుడు మసీహ్ ఒక్కరు కూడ లేకపోవడం ఇది ఎంతటి విచిత్రం. తన భాగ్యములో కేవలం దజ్జాలే మిగిలియున్న ఈ సమాజం, సత్యమైన మసీహ్ ముఖమును చూసే అదృష్టము లేని ఈ సమాజం ఎంతటి దురదృష్టకరమైనదో ఆలోచించండి. వాస్తవానికి ఇస్రాయిల్ సమాజంలో మాత్రం కొన్ని వందల మంది ప్రవక్తలు అవతరించిరి.

మొత్తానికి ఏ సమాజం కోసం అల్లాహ్ తాలా అమరులు అబ్దుల్ లతీఫ్ గారి లాంటి సత్యవంతుడిని, సువార్తవాణి గల వారిని అవతరింపజేసెనో, ఏ సమాజం కోసం వారు అల్లాహ్ తాలాతో సమాచారం పొంది నా సత్యతకు సాక్ష్యమిచ్చి, ఈ మార్గంలోనే తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిరో ఆ సమాజం పై ఆరోపణలు చేయడం ఎంత దైవభక్తి అని అనిపించుకొనును. ఒక పావనుడు, విజ్ఞాన వంతుడు ఒక అసత్యవంతుని కోసం ఇంత అభిమానాన్ని ప్రదర్శిస్తూ ఈ విధముగా ఎందుకు చేయగలడు............

రాజ కుమారులు, అమరులు మౌల్వీ అబ్దుల్ లతీఫ్ గారు తమ రక్తాన్ని చిందిస్తూ, నా సత్యతకు నిదర్శనము నిచ్చెను. **అల్ ఇస్తిఖామత్ ఫౌఖల్ కరామత్** కాని నేటి కాలపు ఉలమాల అలవాటు ఏమిటనగా కేవలం రెండు మూడు రూపాయల కోసం వారు ఫత్వాలను మార్చుతుంటారు. వారి ఫత్వాలు దైవభీతితో కూడినవి కావు. కేవలం మనోవాంచలకు లోనై ఫత్వాలు జారీ చేస్తారు, కాని అబ్దుల్ లతీఫ్ గారు ఎంత నిష్టాపరులు, దైవభక్తులు, సత్యవంతులనగా వారు దైవ మార్గంలో వారి భార్య పిల్లలను లెక్కచేయకుండా తమ ప్రాణాలను అర్పించిరి. ఇలాంటి వారే స్వచ్ఛమైన ఉలమాలు. వీరి ఆచరణలు, వాక్కులే అనుసరణకు ఆమోద యోగ్యమైనవి. వీరే చివరి వరకు దేవుని మార్గంలో తమ సత్యతను ప్రదర్శించి ఆదర్శముగా నిలిచిరి.

(హఖీఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట: 201-213)

☆☆☆☆☆

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# 122వ జల్సా సాలానా ఖాదియాన్ 2016 సంక్షిప్త నివేదిక

**అహ్మదియ్యా జమాఅత్ కేంద్రమైన ఖాదియాన్ దారుల్ అమాన్‌లో సఫలీకృతమైన, శుభప్రధమైన 122వ వార్షిక బహిరంగ సభ నిర్వాహణ.**

**ఎం.టి.ఏ ప్రత్యక్ష ప్రసారం ద్వార జల్సా ప్రాముఖ్యతను వివరిస్తూ, సభికులనుద్దేశిస్తూ ప్రసంగించిన హుజూర్ అన్వర్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ 5వ ఖలీఫా గారు, భక్తి శ్రద్ధలతో ప్రసంగమును ఆలకించిన సభికులు.**




(కుడి నుండి ఎడుమకు) 122వ జల్సా సాలాన ముగింపు సమావేశములో ఎం.టి.ఏ ప్రత్యక్ష ప్రసారం ద్వార సభికులను ఉద్దేశిస్తూ ప్రసంగిస్తున్న హుజూర్ అన్వర్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ 5 వ ఖలీఫా గారు, ఎంతో శ్రద్ధతో ప్రసంగమును ఆలకిస్తున్న లండన్ సభికులను రెండవ ఫోటోలో, ఖాదియాన్ సభికులను మూడవ ఫోటోలో చూడవచ్చును.

**(చివరిభాగం)**

ఎం.టి.ఏ ద్వారా ప్రత్యక్ష ప్రసారం ప్రారంభమైనది, హుజూర్ గారు బైతుల్ ఫుతూహ్ లోని తాహిర్ ప్రాంగణములో ఏర్పాటు చేసిన వేదికపై ఆసీనులైనారు. లండన్‌లో కూడ 5 వేల కన్న అధిక అహ్మదీయులు కూడ హుజూర్ గారి ప్రసంగం కోసం వేచి యుండిరి.

గౌ॥ హాఫిజ్ జఫరుల్లాహ్ గారు పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క అన్నూర్ అధ్యాయపు 55వ సూక్తి నుండి 57వ సూక్తి వరకు పఠణము చేసి అనువాదమును చదువి వినిపించిరి. తదుపరిగౌ॥ సయ్యద్ ఆషిక్ హుస్సేన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఫార్సి పద్యమును, దాని అనువాదమును చదువి వినిపించిరి. ఆ తరువాత గౌ॥ ముర్తజా మన్నాన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉర్దూ పద్యమును మధుర స్వరంతో చదువి వినిపించిరి.

హుజూర్ గారు ప్రసంగించుటకు డెస్క్ వద్దకు రాగానే ఖాదియాన్ జల్సా ప్రాంగణము మరియు లండన్ నుండి ఇస్లామీ నినాదాలు ఆకాశాన్ని దద్దరిల్లింప జేసాయి.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రసంగము:

తష్షహుద్, తవూజ్ మరియు సూర ఫాతియా పఠణము తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఈ క్రింది సూక్తిని పఠించిరి: " ఖుల్ ఇన్ కుంతుం తుహిభ్బూనల్లాహ్ ఫత్తబిహూని యుహిబిబుకుముల్లాహు వయఘ్ఫిర్‌లకుం జునూభకుం వల్లాహ్ ఘఫూరుర్రహీం" (ఆలే ఇమ్రాన్:32). అనువాదము: నీవు ఇట్లనుము, ఒకవేళ నీవు అల్లాహ్ తాలాను ప్రేమిస్తున్నచో నీవు నన్ను అనుసరించుము, ఫలితముగా అల్లాహ్ మిమ్ము కూడ ప్రేమించును, మీ పాపములను క్షమించును, అల్లాహ్ అధికముగా క్షమించువాడు, పదే పదే కరుణించువాడు.

హుజూర్ అన్వర్ మరల ఇట్లనిరి: ఒకవేళ మనము అల్లాహ్ ప్రీతిని పొందదలచినచో, తమ దుఆలను ఆమోదింప జేసుకోదలచినచో అందుకు ఒకటే మార్గంను సూచించడం జరిగినది. ఆ మార్గం మీరు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సాంప్రదాయమును అనుసరించాలి. ఆ సాంప్రదాయమును అనుసరించుటకు వారు (స) తమ అనుచరుల ద్వారా వారు ఆచరించిన ప్రతి ఆచరణను గూర్చి మన వరకు అందించి వారు (స) మనపై ఎంతో ఉపకారం చేసిరి. అంతేగాకా పవిత్ర ఖుర్‌ఆన్‌లో తెల్పబడిన ప్రతి ఆదేశాన్ని వారు (స) ఆచరించి చూపేవారు, దాని గూర్చి అవగాహణ కల్పించేవారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణలు, ఆలోచనలు ఏవిధముగా ఉండేవని కొందరు అడిగిన ప్రశ్నకు హజ్రత్ ఆయిషా రజియల్లాహు అనుహా గారు కేవలం మూడు పదాలలోనే కాన **ఖులుఖుహు అల్ ఖుర్‌ఆన్** అనగా వారి (స) ఆచరణలు, ఆలోచనలు అన్నియు పవిత్ర ఖురాన్‌లో పేర్కొనబడినట్లుగానే యుండేవి. నేటి కాలంలో అల్లాహ్ తాలా మనపై మిక్కిలి ఉపకారం చేస్తూ , హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యుడిని మసీహ్ మౌవూద్ మరియు మహ్దీ మౌవూద్‌గా, తన దూతగా అవతరింపజేసి ప్రవక్తల గౌరవమును, ప్రత్యేకముగా హుజూర్ (స) గారి మార్గదర్శకంను గూర్చి సంపూర్ణముగా అవగాణ కల్పించెను.

హుజూర్ అన్వర్ మరల ఇట్లు తెల్పిరి: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇట్లు తెల్పిరి: ప్రవక్తలు, సందేశహరులు, ధర్మస్థాపకులు కేవలం వారిని పూజింపజేసుకోవడం కోసం ప్రపంచములో అవతరించకుండా వారు కేవలం దైవ ఏకత్వంను స్థాపించడం కోసం, ప్రజలు వారి బోధనలకు అనుగుణముగా అనుసరింప జేయుటకు అవతరించెదరు. అప్పడే మిమ్ము దేవుడు ప్రేమించును. అందుకే అల్లాహ్ ప్రియులుగా మారుటకు హజ్రత్ ముమమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వచ్ఛతతో అనుసరించినప్పడే సాధ్యమవునని ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెల్పడం జరిగినది. అందుకే గుర్తుంచుకోవలసిన మరో విషయం ఏమిటనగా సత్యవంతులు, సత్కార్యులు ప్రపంచములో ఏకేశ్వరో పాసానంనకు ఉదాహరణగా నిలిచెదరు.

ప్రక్తలు అన్నింటికన్న ముందు నేర్పించునది ఏకేశ్వరవాదం, దానిని చివరి స్థాయి వరకు తీసుకవెళ్లినది కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్కరే, ఈ ఏకేశ్వర వాదమునే వారు (స) తమ అనుచరులలో నెలకొల్పిరి. అనుచరులు ప్రవక్త (స) నుండి ప్రయోజనం పొందిరి. అల్లాహ్ ను ఏవిధముగా అభిమానించాలి, ఆరాధించాలి అనే ప్రామాణికములను కూడ చూసిరి. ఫలితముగా వారిలో కూడ ఒక స్వచ్ఛమైన ఇచ్ఛ కలిగెను. అనుచర వర్గం యొక్క ప్రత్యేక శ్రద్ధ వలన, వారి చేసిన ఉపకారము వలన ఆ సాంప్రదాయము మన వరకు చేరుకున్నది. ఈ అంశంను గూర్చి వివరిస్తూ హుజూర్ గారు హజ్రత్ ఉమర్ (ర) గారి ఒక సంఘటణను వివరించిరి. అల్లాహ్‌పై గాకుండా మరెవరిపై కూడ ప్రమాణం చేయకూడదు. కొందరు తాము ప్రేమించు వారిపై ప్రమాణం చేస్తారు. ఈ విషయాలు ఏకేశ్వర వాదం నుండి దూరం చేయునవి.

ఒక సంధర్భములో ఒక ప్రశ్నించువాడు ఇలా ప్రశ్నించెను, ఓ ప్రవక్తా! కొందరు తమ పరాక్రమము కోసం, కొందరు తమ పౌరుషం కోసం, మరికొందరు యుద్ధ సంపద కోసం పోరాడుతుంటారు, వారిలో జిహాద్ చేసేవారు ఎవరు? వారు (స) ఇట్లు సమాధానం ఇచ్చిరి. దేవుని కలిమాను కీర్తింపజేయడం కోసం మరియు ఏకేశ్వర వాదంను స్థిరపర్చడం కోసం యుద్ధం చేయువారే అసలైన జిహాదీలు.

ఒక సందర్భములో మక్కా నాయకులు హుజూర్ (స)తో సంభాషించుటకు కబురు పంపిరి. ఆ తరువాత ఆ నాయకులు వారి(స)ని ఇట్లు ప్రలోభాలకు గురి చేసిరి, ఒకవేళ నీవు ధనమును ప్రోగు చేసుకొనుటకు ప్రయత్నిస్తున్నచో మేము నీకు ధనమును సమకూర్చెదము, మన జాతిలోనే అందరికన్న పెద్ద ధనవంతునిగా నిన్ను చేసెదము. ఒకవేళ నాయకత్వంను కోరుకున్నచో నిన్నే మా నాయకుడిగా స్వీకరించెదము. అందుకు హుజూర్ (స) ఇట్లు సమాధానం ఇచ్చిరి: మీరు నన్ను తప్పగా అర్థం చేసుకున్నారు. నేను ఎన్నడు వీటిని ఆశించలేదు. దేవుడు నన్ను కేవలం ఒక అవతార పురుషున్ని చేసి పంపినాడు, అందుకే నేను దేవుని సందేశమును మీకు అందించాను. ఒకవేళ మీరు స్వీకరించినచో మీకు ప్రయోజనం చేకూర్చును. స్వీకరించదలచనిచో దేవుడు తీర్మాణం చేసే వరకు సహనంను పాటించుము. ఏవిధముగా ఏకేశ్వర వాదం స్థిరపడి వ్యాపించినదో ఆ తరువాత కాలంలో చూడండి.

హుజూర్ అన్వర్ మరల ఇట్లు తెల్పిరి: ఏకేశ్వర వాదమునకు శిఖర స్థాయిని, ఆరాధనలలో ఉన్నత ప్రామాణికమును పాటించినప్పడే లభించును. మన ప్రియతమ నాయకుడు అందుకు కూడ ఉదాహరణను చూపిరి. అందుకే అల్లాహ్ తాలా వారి ఉదాహరణకు ఈ విధముగా సాక్ష్యమునిచ్చెను. **అల్లజి యరాక హీన తఖూమూ వతఖల్లుబుక ఫి స్సాజిదీన్** అల్లాహ్ ఇట్లు సాక్ష్యమిచ్చెను. ఏకేశ్వరత్వంను స్థాపించుటలో ఎంతటి స్వచ్ఛమైన సమాజంను తయారు చేసిరనగా వారు తమ రాత్రులను ఆరాధనలలోనే గడుపేవారు. మనకు ఎక్కడైతే ఏకేశ్వరత్వపు స్థాపనగూర్చి ఆవేధన కల్గునో, అక్కడే వారు (స) తమను అనుసరించే వారిని కేవలం అల్లాహ్ ముందు మోకరిల్లే వారిగా తీర్చి దిద్దాలనే తపన కూడ కనిపిస్తుంది.

ఒక సందర్భములో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిట్లు తెల్పిరి: ప్రతి ప్రవక్తకు ఒక ఆకాంక్ష ఉంటుంది. కాని నా ఆంకాక్ష కేవలం ఆరాధనయే. ఒక అనుచరుడు ఈ విధముగా సెలవిచ్చెను. ఒకసారి హుజూర్ (స) నమాజ్ సల్పుచుండిరి, వారి చాతిలో నుండి విసురురాయి తిరిగినట్లుగా శబ్ధం వచ్చుచుండెను. మరొక హదీసులో కుండలలో మాంసము ఉడికిన శబ్ధం వలే వచ్చినట్లు గలదు. హజ్రత్ ఆయిషా (ర) ఇట్లు తెల్పిరి: రాత్రి వేళలో నమాజును వీడకుము, ఎందుకనగా హుజూర్ (స) రాత్రి వేళ నమాజ్‌ను వదిలి పెట్టేవారు కాదు. ఒకవేళ వారు అనారోగ్యమునకు గురి అయినచో కూర్చొని నమాజ్ సల్పేవారు, ఒక రోజు అనారోగ్యముగా ఉన్నా కూడ పెద్ద పెద్ద సూరాలను పఠించిరని కూడా మరల వారు (ర) తెల్పిరి.

వారి (స) అనుచరులు వారి భక్తిని గ్రహించిరి, వారి నడవడికను ఆదర్శముగా చేసుకొనిరి, గతంలో అన్యారాధన చేయువారందరు ఎంతటి ఏకేశ్వర వాదులుగా పరివర్తనం చెందిరనగా రాబోవు తరాల వారికి వారే మార్గదర్శకంగా నిలిచిరి. అనుచర వర్గం ఏ విధముగా ఉండేది, హుజూర్ (స) వారిలో ఎలాంటి మార్పును తీసుక వచ్చిరి అనే విషయంను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు తెల్పిరి: **వ యాకులూన కమా తాకులూన అన్‌ఆమా** నుండి **యబీతూన లి రబ్బిహిం సుజ్జిదం వఖియామా** గా మార్చివేసిరి. ఇందుకు ఉదాహరణ ప్రపంచ చరిత్రలోని ఏ జాతిలో కూడ మనకు కనిపించదు. ఈ సత్యాన్ని ప్రపంచము తప్పకుండా స్వీకరించవలసి యుండును.

నేటి కాలంలో కూడ అలాంటి పరివర్తమును కల్గించుటకు అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అవతరింప జేసెను. మనము మన బలహీనతలను గూర్చి తెలుసుకోవాలి, వాటిని గుర్తించాలి. ప్రవక్తలు ప్రపంచములో సత్యాన్ని వ్యాపింపజేయుటకు అవతరించెదరు. శత్రువులు కూడ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఘనతను అంగీకరించిరి, ఇది కూడ వారి (స) యొక్క ఉన్నత స్థాయి. ఒక సారి శత్రువులు వారిని గూర్చి మాంత్రికుడిగా, అసత్య వంతుడిగా ప్రచారం చేయవలెనని పన్నాగం పన్నిరి. కాని నజీర్ బిన్ హారిస్, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మీ మధ్యలోనే యువ్వనంలోకి అడుగుపెట్టెను. మరియు అందరి కన్న సత్యవంతుడు, న్యాసవంతుడు. అలాంటిది వారు (స) నేడు ఒక సందేశమును తీసుకరాగా, మీరు అతనిని ఒక అసత్యుడుని ప్రచారం చేస్తున్నారు. వాస్తవానికి అతడు అసత్యుడు కాదు, మాంత్రికుడు కాదు, పిచ్చివాడు కాదు, కవి కాదు. అని తెలిపెను.

మరొక సందర్భములో అబూజహల్ ఇట్లనిరి: నేను నిన్ను అసత్యవంతుడవని అనడం లేదు., కాని నీవు తీసుక వచ్చిన బోధనలు అసత్యవంతమైనవి. అందుకు హుజూర్ (స) ఇట్లు సమాధానం నిచ్చిరి, నేను ఇంతకాలం మీ మధ్యలో ఉన్నాను, కాని మీరు ఎన్నడు నన్ను అసత్యవంతుడని అనలేదు, అలాంటిది జీవితాంతం నేను సత్యమునే పలికినప్పడు బోధనల విషయంలో నేను ఎందుకు అసత్యము చెప్పెదను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మరల ఇట్లు తెల్పిరి: ప్రవక్తలు సత్యమార్గం ద్వార తమను స్వీకరింప జేసుకొనిరి. **ఫకద్ లభిస్తుం ఫీకుం ఉమరన్ మిన్ కబ్లికుం** అని పవిత్ర ఖురాన్ సూక్తిలో సాక్ష్యము గలదు. అందుకే ఈ ప్రవక్తను విశ్వసించువారు వారి విశ్వాస ప్రామాణికము ఏ స్థాయిలో ఉన్నదో ఒక్కసారి గమనించుకోవాలి.

ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఒక విశిష్టతను తెల్పుచూ హుజూర్ అన్వర్ మరల ఇట్లు తెల్పిరి: అల్లాహ్ తాలా క్రమక్రమముగా వారి (స) కి విజయాలు చేకూర్చినప్పడు వారి (స) లో ఎంతగా వినయము పెరిగినదనగా, ఒక వ్యక్తి భయంతో వణుకుతూ వారి (స) ముందు నిలబడినప్పడు వారు (స) నీవు ఎందుకు భయము నొందుచున్నావు? నేను కేవలం ఒక వృద్ధురాలి కుమారుడిని మాత్రమే.

మరొక సందర్భములో హుజూర్ (స) ఇట్లు తెల్పిరి: ఎవరు కూడ వారి కర్మల వలన మోక్షం పొందలేరు. అందుకు అనుచర వర్గం వారు ఓ ప్రవక్తా! మీరు కూడనా? అని ప్రశ్నించిరి. అందుకు హుజూర్ (స) గారు హాఁ నేను కూడ, అల్లాహ్ తాలా నన్ను తన కరుణలోకి తీసుకున్నచో

(పేజి నం 8లో చదువుము)

# జుమా ప్రసంగము

ధర్మము, మతము తమ స్వాతంత్ర్యమును హరిస్తున్నదని, కొన్ని ఆంక్షలు విధిస్తున్నదని కొందరు భావింతురు. వాస్తవానికి ధర్మ శాసనము మానవ భారములను తగ్గించడమే కాక అన్ని రకాల బాధలు, ప్రమాదముల నుండి మానవులను రక్షించును. మీ కొరకు అవతరించబడిన ఈ ధర్మము అనగా ఇస్లాం ధర్మములో మిమ్ములను ఇబ్బందికి గురి చేయు ఏ ఆదేశము లేదని, అల్లాహ్ తఆలా ఈ సూక్తిలో స్పష్టము చేసినాడు.

కొన్ని విషయములు బాహ్యములో చిన్నవిగా కనిపించును. కాని కాలానుగుణంగా వాటిని సామాన్యమైనవిగా భావించినచో వాటి ఫలితములు భయంకర స్థితిని దాల్చును. కనుక ఒక విశ్వాసి ఎన్నడు ఏ విషయమును చిన్నదిగా భావించకూడదు.

కొందరు అమ్మాయిలు యవ్వన దశకు చేరుకోగానే ఇస్లాంలో ముసుగెందుకు అనివార్యము?, టైట్ జీన్స్, బ్లౌజ్ ధరించి ముసుగు లేకుండా మేమెందుకు బయటికి వెళ్లకూడదు ?, ఇక్కడి యూరప్ స్వతంత్ర అమ్మాయిల వలె మేమెందుకు వస్త్రాలు ధరించకూడదు ? అని నన్ను ప్రశ్నిస్తుంటారు. ఇందుకై ముందుగా గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ధర్మముపై మనము నిలవదలచినచో ధార్మిక బోధనలను కూడ మనము పాటించవలసి యుండును. మేము ముస్లింలము, ధర్మముపై నిలిచియున్నామని ప్రకటించినచో నిబంధనలను పాటించుట కూడ తప్పనిసరి. అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశములను పాటించుట కూడ తప్పనిసరి. లజ్జత విశ్వాసములోని భాగమని ఆం'హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిరి.

ప్రతి అహ్మదీ యువతి, యువకులు, స్త్రీ, పురుషుడు తమ లజ్జత ప్రామాణికమును పెంచుకొంటూ, సమాజ మలినము నుండి తప్పించుకొనుటకు ప్రయత్నించవలెను. అంతేగాని మనము ముసుగును ఎందుకు తప్పకుండా వేసుకోవాలి?, టైట్ జీన్స్, బ్లౌజ్ ఎందుకు వేసుకోకూడదు? అని ఆలోచించి మనస్తాపమునకు గురి కాకూడదు. బాల్యము నుండే పిల్లలకు ఇస్లామీయ బోధన, సమాజ దుష్టత్వముల గురించి చైతన్య పరచుట తల్లుల బాధ్యత. అప్పుడే మన పిల్లలు ధర్మముపై నిలబడగలరు. నామమాత్రపు ప్రగతి చెందిన విష సమాజము నుండి రక్షింపబడుదురు. ఈ దేశాలలో నివసిస్తూ తమ పిల్లలను ధర్మముతో అనుసంధానం చేయుటకు, లజ్జతను కాపాడుకొనుటకు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున జిహాద్ (ప్రయత్నములు) చేయవలెను. అందుకు వారు తమ సత్ప్రవర్తనలను కూడ ఉదాహరణగా చూపవలసి యుండును.

ఈ కాలము చాలా భయంకరమైనదని అహ్మదీయులమైన మనము గుర్తుంచుకోవలెను. షైతాన్ నలు వైపుల నుండి గట్టి దాడులు చేయుచున్నాడు. ముస్లిములు ప్రత్యేకంగా అహ్మదీ ముస్లిములు, స్త్రీ, పురుషులు, నవయువకులు అందరు ధార్మిక విలువలను స్థాపించుటకు ప్రయత్నించనిచో మన రక్షణకు ఎలాంటి నమ్మకము లేదు.

మేము సింగారించుకొంటాము, ఒకవేళ మా ముఖమును ఎవరికి కనబడకుండా ముసుగు ధరించినచో మా సింగారమంతయు అసౌందర్యముగా మారుతుంది. ఇలాంటి పరిస్థితులలో మేము ఎలా ముసుగు వేసుకోవాలని కొందరు స్త్రీలు సాధారణముగా ప్రశ్నిస్తుంటారు. ఇందుకు సమాధానం ఏమిటనగా ముందుగా మీరు సింగారించుకోకూడదు. ఒకవేళ సింగారించుకో దలచినచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సూచించిన ముసుగు ప్రామాణికమును దృష్టియందుంచుకొని సింగారించుకోవాలి. మొత్తానికి సింగారించుకున్న తరువాత కూడ ముసుగు తప్పక ధరించవలెను. అయినా అల్లాహ్ తాలా ఆదేశానుసారంగా నడుచుకుంటూ తమ సింగారాన్ని కప్పి పుచ్చుకుంటారా? లేక ప్రపంచమునకు తమ సింగారమును చూపించుటకు ముసుగును వదిలి వేయుదురా?. వారే నిర్ణయించుకోవాలి.

మరో విషయము నేను మురబ్బీలకు, వారి భార్యలకు కూడా చెప్పదలచినాను. వారు తమ దుస్తులు, తమ చూపుల విషయములో చాలా జాగ్రత్త పాటించవలెను. వారి ఉదాహరణను జమాఅత్ చూడును. ముబల్లిఘ్, మురబ్బి భార్య కూడా మురబ్బియే. ఆమె తన ప్రతి విషయములో ఆదర్శంగా యుండవలెను. మన పురుషులు కూడా స్త్రీలు కూడా సభ్యత గురించి గొప్ప ప్రమాణాలను స్థాపించువారగుదురు గాక! ఇస్లామీయ ఆదేశములను అన్ని విధాలా మనము పాటించువారమగుదుము గాక! (ఆమీన్).

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 13 జనవరి 2017 ( 13 సులహ్ 1396 హి.షు) తేదీన మస్జిద్ ఫజల్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

ధర్మము, మతము తమ స్వాతంత్ర్యమును హరిస్తున్నదని, కొన్ని ఆంక్షలు విధిస్తున్నదని కొందరు భావింతురు. కాని అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇట్లనెను: وَمَا جَعَلَ عَلَيْكُمْ فِي الدِّيْنِ مِنْ حَرَجٍ (అల్‌హజ్:79) అనగా ధర్మము వలన మిమ్ము కష్టాలకు గురిచేయుట మా లక్ష్యము కాదు. వాస్తవానికి ధర్మ శాసనము మానవ భారములను తగ్గించడమే కాక అన్ని రకాల బాధలు, ప్రమాదముల నుండి మానవులను రక్షించును. మీ కొరకు అవతరించబడిన ఈ ధర్మము అనగా ఇస్లాం ధర్మములో మిమ్ములను ఇబ్బందికి గురి చేయు ఏ ఆదేశము లేదని, అల్లాహ్ తఆలా ఈ సూక్తిలో స్పష్టము చేసినాడు. అంతేగాకా ప్రతి చిన్న ఆదేశము నుండి పెద్ద ఆదేశము వరకు అన్నియు కరుణ, శుభములతోనే నిండియున్నవి. మానవ ఆలోచన తప్పు కావచ్చును కాని అల్లాహ్ తఆలా శాసనములో ఎలాంటి తప్పిదముండదు. అల్లాహ్ తఆలా సృష్టి అయిన మనము అతని ఆదేశానుసారం నడుచుకొననిచో మనమే నష్టపోవుదుము. ఒకవేళ మానవుడు తెలివిని ఉపయోగించనిచో నేను మానవులను మార్గభ్రష్టులుగా చేస్తానని ఆది నుండి ప్రతిజ్ఞ చేసిన షైతాన్ మనలను వినాశక లోయలో పడవేయును. ఈ దాడి నుండి రక్షణ పొందగోరినచో అతని ఆదేశములను అనుసరించుట అనివార్యము. కొన్ని విషయములు బాహ్యములో చిన్నవిగా కనిపించును. కాని కాలానుగుణంగా వాటిని సామాన్యమైనవిగా భావించినచో వాటి ఫలితములు భయంకర స్థితిని దాల్చును. కనుక ఒక విశ్వాసి ఎన్నడు ఏ విషయమును చిన్నదిగా భావించకూడదు.

నేడు ప్రపంచములోని అధికులు ధర్మమును వీడినట్లు మనము చూస్తున్నాము. అందుకే వారి మంచి, చెడుల ప్రామాణికములు కూడ మారుచున్నవి. ఉదా॥ స్వాతంత్ర్యము పేరున స్త్రీ, పురుషులలో నగ్నత్వము అధికమగుచున్నది. విచ్చలవిడిగా నిర్లజ్జ పనులు చేయుటయే ప్రగతికి చిహ్నముగా భావిస్తున్నారు. నామ మాత్రానికి కూడ వారిలో లజ్జ కనిపించడం లేదు. కనుక ఇక్కడ యుంటున్న మన అబ్బాయిలు, అమ్మాయిలపై కూడ దీని ప్రభావము పడుట సహజమే. కొంత మేరకు పడుచున్నది కూడ.

కొందరు అమ్మాయిలు యవ్వన దశకు చేరుకోగానే ఇస్లాంలో ముసుగెందుకు అనివార్యము?, టైట్ జీన్స్, బ్లౌజ్ ధరించి ముసుగు లేకుండా మేమెందుకు బయటికి

వెళ్లకూడదు ?, ఇక్కడి యూరప్ స్వతంత్ర అమ్మాయిల వలె మేమెందుకు వస్త్రాలు ధరించకూడదు ? అని నన్ను ప్రశ్నిస్తుంటారు. ఇందుకై ముందుగా గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ధర్మముపై మనము నిలవదలచినచో ధార్మిక బోధనలను కూడ మనము పాటించవలసి యుండును. మేము ముస్లింలము, ధర్మముపై నిలిచియున్నామని ప్రకటించినచో నిబంధనలను పాటించుట కూడ తప్పనిసరి. అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశములను పాటించుట కూడ తప్పనిసరి. లజ్జత విశ్వాసములోని భాగమని ఆంహ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిరి.

(సహీ బుఖారి, కితాబుల్ ఈమాన్, బాబ్ ఉమూరుల్ ఈ మాన్ హదీస్ 9)

కనుక మన విశ్వాసమును రక్షించుకొనుటకు లజ్జతతో కూడిన వస్త్రధారణ, ముసుగు తప్పనిసరి. ప్రగతి చెందిన దేశము స్వాతంత్ర్యము, ప్రగతి పేరున తమ లజ్జతను వీడుచున్నచో దీనికి ముఖ్య కారణము వీరు ధర్మము నుండి దూరము వెళ్ళడం. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంను విశ్వసించి బైఅత్ చేసిన అమ్మాయి, ఒక అహ్మదీ స్త్రీ, పురుషుడు ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిస్తానని ప్రతిజ్ఞ చేసినప్పుడు ధార్మిక బోధనానుసారము నడుచుకొన్నప్పుడే ప్రాధాన్యతనిచ్చినట్లు అగును. ప్రతి విషయమును హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం స్పష్టముగా వివరించుట కూడ మన అదృష్టమే. ఈ అసభ్యత, నిర్లజ్జత గురించి ఒక చోట హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి:

యూరప్ ప్రజల వలె ముసుగును వీడవలెనని ప్రజలు పట్టుబట్టుచున్నారు. కాని ఇది ఏ మాత్రము సమంజసము కాదు. స్త్రీల ఈ స్వాతంత్ర్యమే పాపములకు, నేరములకు మూలమగును. ఇటువంటి స్వాతంత్ర్యమును కొనసాగించుచున్న దేశముల ప్రవర్తనల స్థితిని అంచనా వేయుము. ఈ స్వాతంత్ర్యయము, ముసుగును వీడినందున వారి పవిత్రత, సభ్యత పెరిగినచో మేము తప్పిదములో యున్నామని అంగీకరించెదము. స్త్రీ, పురుషులు యవ్వనములో యున్నప్పుడు, ఆపై స్వతంత్ర్యము, విచ్చల విడిగా యున్నచో వారి సంబంధములు ఎంత ప్రమాదకరముగా మారునో గమనించుము. వంకర చూపులు చూచుట, మనో వాంచలకు లోనగుట మానవుని బలహీనత. ముసుగు ధరించినను పాపములు జరుగుచున్నచో స్వతంత్ర్యములో ఇంకా ఏమియు జరుగును?. ముక్కుతాడు లేని గుర్రముల వలె మారిన పురుషుల స్థితిని గమనించుము. దైవ భీతి లేదు, అంతిమ దినముపై నమ్మకము లేదు. ప్రాపంచిక అభిరుచులను తమ దేవుళ్లుగా మలుచుకున్నారు. ఈ స్వాతంత్ర్యము కన్న ముందు, ముసుగును విడిచిపెట్టే ముందు పురుషుల ప్రవర్తనలను చక్కదిద్దుము. చివరికి తమ మనో భావాలకు లోను కాకుండా యుండేంత శక్తి అయినా పురుషులలో యుండవలెను. ఆ తదుపరి ముసుగు అనివార్యమా? , కాదా? అని చర్చించుము. కాని ప్రస్తుత పరిస్థితిలో స్వాతంత్ర్యము, ముసుగును వీడుటపై పట్టుబట్టుట మేకలను పులుల ముందు వేయుటయే అగును. వీరికేమైనది?. ఒక విషయ ఫలితమును వీరు గమనించడం లేదు. స్త్రీలను ముసుగు లేకుండా వారి ముందు పంపుటకు పురుషుల స్థితి సంస్కరించబడినదా? అని తమ వివేకంతో ఆలోచించవలెను.

(మల్ఫూజాత్, సంపుటి7, పుట 134-135, ప్రచురణ 1985, లండన్)

నేటి సమాజములో మనకు కనిపించుచున్న దుష్టత్వములు, హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక్కొక్క అక్షరమును ధృవీకరిస్తున్నవి. కావున ప్రతి అహ్మదీ యువతి, యువకులు, స్త్రీ, పురుషుడు తమ లజ్జత ప్రామాణికమును పెంచుకొంటూ, సమాజ మలినము నుండి తప్పించుకొనుటకు ప్రయత్నించవలెను. అంతేగాని మనము ముసుగును ఎందుకు తప్పకుండా వేసుకోవాలి?, టైట్ జీన్స్, బ్లౌజ్ ఎందుకు వేసుకోకూడదు? అని ఆలోచించి మనస్తాపమునకు గురి కాకూడదు. బాల్యము నుండే పిల్లలకు ఇస్లామీయ బోధన, సమాజ దుష్టత్వముల గురించి చైతన్య పరచుట తల్లుల బాధ్యత. అప్పుడే మన పిల్లలు ధర్మముపై నిలబడగలరు. నామమాత్రపు ప్రగతి చెందిన విష సమాజము నుండి రక్షింపబడుదురు. ఈ దేశాలలో నివసిస్తూ తమ పిల్లలను ధర్మముతో అనుసంధానం చేయుటకు, లజ్జతను కాపాడుకొనుటకు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున జిహాద్ (ప్రయత్నములు) చేయవలెను. అందుకు వారు తమ సత్ప్రవర్తనలను కూడ ఉదాహరణగా చూపవలసి యుండును.

కొద్ది రోజుల క్రితం ఒక అమ్మాయి నాకు ఒక్క ఉత్తరమిట్లు వ్రాసెను. నేను చాలా చదువుకున్నాను. బ్యాంకులో నాకు మంచి ఉద్యోగం లభించే అవకాశమున్నది. అక్కడ ముఖమును కప్పుకొనుట, ముసుగు ధరించుట, కోట్ కూడ ధరించే విషయంలో ఆంక్షలు యున్నచో నేనక్కడ ఉద్యోగం చేయవచ్చునా ?, పని నుంచి బయటికి రాగానే ముసుగు ధరిస్తాను. ఉద్యోగము చేసే అమ్మాయిలు తాము పని చేయుచున్న చోట ముసుగు తొలగించి పని చేయవచ్చునని మీరు చెప్పినట్లు నేను వినియుంటిని. ఈ అమ్మాయిలో కొంత సంస్కారము యున్నందున మీరు నివారించినచో నేను ఉద్యోగం చేయనని కూడ వ్రాసినది. ఇది ఒక్కరిద్దరి ప్రశ్న కాదు, చాలా మంది అమ్మాయిల ప్రశ్న. అందుకు సమాధానం ఏమిటనగా, వైద్యులకు కొన్ని తప్పని పరిస్థితులు ఎదురవును. అక్కడ సాంప్రదాయ ముసుగు లేదా బుర్ఖా ధరించి పని చేయలేరు. ఉదా॥ శస్త్ర చికిత్స చేసేటప్పుడు. కాని అక్కడ వారి వస్త్రాధారణ ఎలా యుండుననగా తలపై కుల్లాయి (టోపీ) యుండును. మేల్ముసుగు (మాస్క్) కూడా యుండును. వదులైన దుస్తులు యుండును. మిగతా సమయములలో వైద్యులు కూడా ముసుగులో పని చేయవచ్చును. రబ్వాలో మన వైద్యురాల్లు యున్నారు. డా॥ ఫహ్మీదహ్. మేము వారిని ఎల్లప్పుడు ముసుగులోనే చూసినాము. డా॥ నుస్రత్ జహాం గారు. వారు కూడా ముసుగును దిట్టముగానే ధరించేవారు. వారు ఇక్కడ కూడా విద్యనభ్యసించిరి. అంతేగాకా వారు తమ ప్రతిభను మెరుగు పర్చుకొనుటకు, నూతన పరిశోధనలకు అనుగుణముగా వైద్యము కొనసాగించుటకు వారు ప్రతి సంవత్సరము లండన్‌కు వచ్చేవారు. అయినా కూడా వారు ముసుగులోనే ఉండేవారు. అంతేగాకా అవసరమును మించి కూడా వారు ముసుగును ధరించేవారు. ఇక్కడి వారు ఎవరు కూడా వారిపై గాని, వారి వృత్తిపై గాని ఎలాంటి అభ్యంతరం తెలుపలేదు. ఆ ముసుగు వారి వృత్తిలో ఎలాంటి ఆటంకమును కల్గించలేదు. వారు పెద్ద పెద్ద శస్త్ర చికిత్సలు కూడా చేసారు. కావున ధర్మమునకు అనుగుణముగా నడుచుకోవాలనే సంకల్పము ఉన్నచో మార్గములు వాటంతట అవియే తెరుచుకొనును.

ఇదే విధముగా ప్రతిభ గల అమ్మాయి పరిశోధన చేయుచున్నచో విజ్ఞానశాస్త్ర పరిశోధనా శాల (ల్యాబరేటరీ)లో పని చేయుచున్నచో, అక్కడి ప్రత్యేక దుస్తులు ధరించెదరు. కనుక అక్కడి పరిసరాన్ని బట్టి వస్త్రములు ధరించి, ముసుగు ధరించకున్నా ఫరవా లేదని పరిశోధన చేసే అమ్మాయిలకు నేను చెప్పియుంటిని. అక్కడ కూడ వారు కుల్లాయి ధరింతురు. కాని బయటికి రాగానే ఇస్లాం ఆదేశించిన ముసుగు ధరించవలెను. బ్యాంక్ ఉద్యోగము మానవ సేవకు నేరుగా సంబంధించినది కాదు. అందుకే ఇలాంటి సాధరణ ఉద్యోగాల కొరకు ముసుగును తొలగించుటకు అనుమతి ఇవ్వజాలదు. అట్టి ఉద్యోగాలలో అమ్మాయిలు రోజువారి దుస్తువులు ధరించి, మేకప్ వేసుకొంటారు. ఎలాంటి ప్రత్యేక వస్త్రములు అక్కడ ధరించరు. అందుకే లజ్జత కొరకు సభ్యత గల వస్త్రములు ధరించుట అనివార్యమని సదా గర్తుంచుకోవలెను. ముసగులో ఇప్పుడు పాటించుచున్న పద్ధతి లజ్జత గల వస్త్రములోని భాగమే. ముసుగులో మినహాయింపు ఇచ్చినచో సభ్యత గల వస్త్రములో కూడా అనేక సాకులు చెప్పి మార్పులు చేసుకుందురు. ఇప్పటికే నిర్లజ్జత పెరుగుచున్న సమాజములో కలిసిపోవుదురు. ధర్మ బోధనలను అనుసరిస్తున్న వారిని, ప్రత్యేకంగా ముస్లిములను ధర్మము నుండి ఎలా దూరము చేయాలని ఈ ప్రపంచము మొదటి నుండే ప్రయత్నిస్తున్నది. స్విట్జర్లాండ్‌కు చెందిన ఒక అమ్మాయి, అబ్బాయిలతో ఈత పోటీలో పాల్గొనడానికి నాకు ఖిడియం వేస్తున్నది, కావున అమ్మాయిలకు వేరుగా ఏర్పాటు చేసి అందులో పాల్గొనుటకు అవకాశం కల్పించాలని ఒక వాజ్యము కూడా వేసినది. బహుశా పాఠశాలకు చెందిన ఈత పోటి కావచ్చును. మానవ హక్కులను నెరవేర్చుటలో తమకు తామే సాటిగా భావించే హూమన్ రైట్స్ (మానవ హక్కుల పరిరక్షణ సమితి) వారు ఈ విషయంలో నీవు వేరుగా పోటిలో పాల్గొనాలని ఆశించడం నీ ప్రాథమిక హక్కు, కాని నీ పక్షములో తీర్పు ఇచ్చునంత పెద్ద విషయం ఇది కాదు అని సమాధానం ఇచ్చిరి. కాని ఇస్లాం బోధనల విషయంలో గాని, మహిళల లజ్జతను గూర్చిన విషయంలో గాని వారి వద్దకు ఏది అంశం వచ్చినచో వచ్చినచో మానవ హక్కుల పరిరక్షణ సమితులు కూడా సాకులు చూపుతూ తప్పించుకొంటాయి. కావున ఇలాంటి పరిస్థితులలో అహ్మదీయులు గతంలో కన్న అధికముగా తమ రక్షణ చర్యలకై ప్రయత్నములు చేయవలెను. ఒకవేళ పాఠశాలలో చిన్న పిల్లలకు ఈత కొట్టడం అని వార్యమైనచో, ఆ బాలబాలికలలో కూడ లజ్జత గల దుస్తువులు ధరించాలనే అవగాహన కల్పించడం కోసం ఈత దుస్తువులను ధరింపజేసి ఈతకు పంపవలెను. కొన్ని దేశాలలో అమ్మాయిలు పూర్తిగా ఈత దుస్తువులు ధరించెదరు. ఆ దుస్తువులను చిన్న ముసుగుగా కూడ పిలుచుకొందురు. అమ్మాయిలు, అబ్బాయిలు వేరు వేరుగా ఈతలు ఈదవలెనని తల్లిదండ్రులు తమ పిల్లలకు నేర్పించాలి. అందుకు ప్రయత్నించాలి.

ధార్మిక బోధనలు, సాంప్రదాయాలను ముస్లిముల నుండి అంతమొందించాలని ఇస్లాం వ్యతిరేక శక్తులు చాలా గట్టిగా ప్రయత్నించుచున్నవి. చూడండి! బలవంతముగా ధర్మమును అంతమొందించారనే నింద వారిపై పడకుండా స్వాతంత్ర్యము, అభిప్రాయ స్వేచ్ఛ పేరున ధర్మమును అంతమొందించు ప్రయత్నములో వీరున్నారు. పైగా మనము వారిని ఎంతో సానుభూతి పరులని భావించునట్లుగా ప్రవర్తిస్తారు. షైతాన్ వలే వీరు ఎంతో మధురముగా సంభాషిస్తూ ధర్మముపై దాడి

**విశ్వాసమును అంగీకరించుచు సత్కార్యమును పొందుటకు దుఆ**

رَبَّنَآ اٰمَنَّا فَاكْتُبْنَا مَعَ الشّٰهِدِيْنَ ۝٨٤ وَمَا لَنَا لَا نُؤْمِنُ بِاللّٰهِ وَمَا جَآءَنَا
مِنَ الْحَقِّ ۙ وَنَطْمَعُ اَنْ يُّدْخِلَنَا رَبُّنَا مَعَ الْقَوْمِ الصّٰلِحِيْنَ ۝٨٥

"ఓ మా పోషకుడా! మేము విశ్వసించితిమి, కనుక మమ్ము సాక్ష్యమిచ్చువారిలో వ్రాసుకొనుము. మేము అల్లాహ్‌ను మా వద్దకు వచ్చిన సత్యమును విశ్వసించక యుండుటకు మాకేమయ్యేను. మా పోషకుడు మమ్ములను సన్మార్గముల వర్గములో చేర్చునని మేము ఆశింతుము. (అల్ మాయిదహ్:84,85)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర.
మరియు కుటుంబీకులు: హైద్రాబాదాద్

చేయుదురు. కాని నేటి కాలంలో ఇస్లాంను పునరుద్ధరించు బాధ్యత అహ్మదీయులపైనే గలదను విషయంను మనము ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. అందుకై మనము చాలా వరకు కృషి చేయాలి, కొన్ని ఇబ్బందులను కూడ ఎదుర్కొనాలి. మనము ఎవరితో పోరాడకూడదు. కాని వివేకంతో ముందడుగు వేయాలి. ఒకవేళ నేడు మనము మన ఇస్లామీయ బోధనలకు చెందిన ఏ ఒక్క విషయంలోనైనా వారి మాట విన్నచో, ఆ తరువాత కాలంలో నెమ్మది, నెమ్మదిగా మన అనేక సాంప్రదాయాలపై, ఇస్లామీయ బోధనలపై షరతులు విధించెదరు. ఈ షైతాన్ శక్తులను ఎదురించుటకు కావలసిన ధైర్యమును, అనుగ్రహమును అల్లాహ్ తఆలా మనకు కల్పించాలని, మనము దుఆల వైపు అధికముగా శ్రద్ధ కనబర్చవలసిన అవసరమున్నది. ఒకవేళ మనము సత్యముపై నిలిచినచో, సత్యముపైనే స్థిరముగా యున్నచో మనకు తప్పక ఒక రోజు సఫలము లభించును. ఇస్లాం బోధనలే ప్రపంచమును జయించును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు తెల్పిరి:

"సత్యములో ధైర్యము ఉంటుంది, అసత్యములో పిరికితనం ఉంటుంది. ఎవరి జీవితం అపవిత్రముగా, పాపములతో కూడి యుండునో వారు ఎల్లప్పుడు భయపడుచూనే ఉంటారు. వారు పోటి పడలేరు. ఒక సత్య ప్రియుడి వలే ధైర్యముతో, నమ్మకంతో తన సత్యతను నిరూపించుకోలేరు. తన పవిత్రతకు నిదర్శనమును చూపలేరు. ప్రపంచ విషయాలనే అధ్యాయము చేసి చూడుము!, దేవుడు ఎవరికైనా సుఖమును ప్రసాదించినచో అతనిని చూసి ఈర్ష్య పడని వారు ఎవరు ఉన్నారు. ప్రతి సుఖమునకు ఒక అసూయ పరుడు వెన్నంటి యుండును. ఈ విధముగానే ధార్మిక స్థితి యుండును. షైతాన్ కూడ సంస్కరణకు శత్రువు. అందుకే మానవుడు తన వ్యవహారమును ఎల్లప్పుడు చక్కదిద్దుకోవలెను. ప్రత్యేకించి దేవునితో సక్రమమైన వ్యవహారమును కొనసాగించుకోవాలి. దేవున్ని సంతృప్తి పరచాలి, ఆ తదుపరి ఎవరికి భయపడకూడదు. ఎవరి గూర్చి పట్టించుకోకూడదు. దేవుడు ఆక్రోశం చెందు ఏ కార్యమును కూడ తలపెట్టరాదు. ఇవన్నియు దైవానుగ్రహం మరియు అతని సహాయ సహకారములు లేకుండా సాధ్యము కావు. దైవానుగ్రహం లేనిచో మానవ ప్రయత్నం ఏ ప్రయోజనం చేకూర్చదు. **"ఖులికల్ ఇన్సాను జయీఫ"** (అన్నిసా:29) మానవుడు శక్తి హీనుడు, పాపములతో నిండియున్నాడు. కష్టాలు నలువైపుల నుండి చుట్టుముట్టుచున్నవి. అందుకే సత్కార్యములు చేయు భాగ్యము లభించాలని, సహాయ సహకారాలు, అనుగ్రహములు, అతని కృపకు వారసులము కావాలని అల్లాహ్ తాలాతో దుఆ చేయవలెను."

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 252, ప్రచురణ లండన్ 1985)

మనము దుఆలతోనే ప్రపంచమును మనవైపు మళ్ళించుకోవాలి. అందుకోసం మనము అల్లాహ్ తాలాతో పటిష్ట అనుబంధమును ఏర్పర్చుకొనుటకు ప్రయత్నించాలి.

ఇతర ధర్మాలు శాశ్వతము కాదనే విషయంను మనము గుర్తుంచుకోవాలి. అవి కేవలం వాటి సమయాను కూలంగా వచ్చాయి, ఆయా కాలానుగుణముగా శిక్షణలు ఇచ్చాయి, ఆ తదుపరి కాలం చెల్లిపోయాయి. అందుకే వారి ధార్మిక గ్రంథాలలో అనేక మార్పులు చేర్పులు చోటు చేసుకున్నాయి. కాని వాటన్నింటిలో ఇస్లాం ధర్మము నేటి వరకు సురక్షితముగా యున్నది. ఇస్లాం శాశ్వతముగా యుండును. పవిత్ర ఖుర్ఆన్ బోధనలు ప్రళయ దినము వరకుండును. కనుక ఎలాంటి మనస్తాపమునకు గురి కాకుండా మనము మన బోధనలను పాటించుటకు ప్రయత్నించవలెను. దీనిపై స్థిరముగా యుండవలెను. మీరు చెప్పుచున్న విషయములు అల్లాహ్ తఆలా అభీష్టమునకు విరుద్ధమైనవి, వినాశనము వైపు తీసుకెళ్ళునట్టివని ఇతరులకు కూడ చెప్పవలెను.

మానవున్ని తప్పు త్రోవ పట్టించే విధముగా ఇస్లాం బోధనలు లేవు, దాని బోధనలలో అవసరమున్న చోట మినహాయింపు కోణములు కూడ గలవు. నేను ముందుగా తెల్పినట్లు డాక్టర్లు, రోగులు మొ॥ వారిపై ముసుగు పాటించాలనే ఒత్తిడి ఏ మాత్రము లేదు. కొన్ని సందర్భాలలో కొన్ని జబ్బులకు తప్పనిసరిగా పురుష డాక్టర్లనే సంప్రదించవలసి వచ్చును. మానవుని ప్రాణమును కాపాడుట, మానవుని ప్రాణమును కష్టాల నుండి బయటకు తీయుటయే ధర్మము యొక్క ముఖ్యోద్దేశము, ప్రథమ లక్ష్యము. అందుకే అత్యంత క్లిష్ట పరిస్థితులలో మృత జీవిని, పంది మాంసమును తినుటకు కూడ అనుమతి గలదు. కాని ఆ అనుమతి కేవలం ప్రాణమును కాపాడుకొనుటకు మాత్రమే. అదే విధముగా ఔషధాలలో మత్తు పదార్థములను కూడ ఉపయోగిస్తారు. కాని మొత్తానికి షైతాన్ శక్తులు మనలను ఏ మార్గాలలోనైతే నడిపించుటకు ప్రయత్నిస్తున్నాయో వాటి వెనుక గల ముఖ్య లక్ష్యము నెమ్మది నెమ్మదిగా ధర్మపు హద్దులు చెరిపివేసి ధర్మాలనే నామ రూపాలు లేకుండా చేయడం. వారి ఈ ప్రయత్నములకు వ్యతిరేకముగా అహ్మదీయులమైన మనమే జిహాద్ (ప్రయత్నములు) చేయాలి. మనము అన్ని విషయాలపై ధార్మిక బోధనలకు ప్రాధాన్యము ఇచ్చినప్పుడే, మరియు అల్లాహ్ ఆస్థానంలో మోకరిల్లినప్పుడే మనము ఈ జిహాద్ చేయగలము. మనము విజయమును సాధించగలము.

మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలంలో ఖడ్గపు జిహాద్ అంతమవును, కేవలం మనో సంస్కరణల జిహాద్ కొనసాగును. ఈ అభివృద్ధి చెందిన దేశాలలో ప్రత్యేకించి ముస్లింలు మరియు అహ్మదియ్య ముస్లింలే నా ప్రసంగానికి ఉద్దేశకులు. వారు దేశము పట్ల విధేయత, దేశం కోసం త్యాగాలు చేయడం, దేశాభివృద్ధి కోసం, దేశం ఉన్నత స్థాయికి చేరుకొనుట కోసం అహ్మదీయ ముస్లింలు, సాధారణ ముస్లింలు ప్రయత్నించాలి. ఇది సాధ్యమైనప్పుడే ముస్లింలు దేశ, జాతి ప్రగతికి దోహదపడుచూ ఉన్నత శిఖరాలవైపు తీసుకెళ్ళు చున్నారు గాని, దేశానికి ఎలాంటి నష్టమును కల్గించడం లేదని షైతాన్ శక్తుల నోరు మూసివేయబడును. ఒకవేళ మేము మా ధార్మిక బోధనల వలన మేము ఏదేని విషయంలో నిబంధనలను పాటించుచున్నచో లేదా మేము నిబంధనలకు బాధ్యులమైనచో ప్రభుత్వాలకు, న్యాయస్థానాలకు మా విషయాలలో జోక్యం చేసుకొను హక్కు లేదని మనము ప్రజలకు, ప్రభుత్వాలకు తెలియ పర్చాలి. వీటి వలన అశాంతి నెలకొనును. వలస వాదులకు, స్థిర వాసుల మధ్య వైశమ్యాలు పెరుగును. ఎవరినైతే వీరు వలసవాదులుగా ఈ దేశంలో పేర్కొంటారో వారు రెండవ లేదా మూడవ తరం వారు. హాఁ దేశానికి నష్టము కల్గించినచో, దేశం పట్ల విధేయత లేనిచో, దేశంలో అసత్యము, అనిశ్చితి నెలకొల్పుచున్నచో వారి ని పట్టుకొని శిక్షించే హక్కు న్యాయస్థానాలకు, ప్రభుత్వాలకు గలదు. అంతేగాని ధార్మిక బోధనలపై ఆచరిస్తుండగా నివారిస్తూ, మీరు మీ ధర్మము ప్రకారం నడుచుకున్నచో ఈ దేశ సాంప్రదాయలలో మమేకం కావడం లేదని వాదించే హక్కు లేదు.

ఈ కాలము చాలా భయంకరమైనదని అహ్మదీయులమైన మనము గుర్తుంచుకోవలెను. షైతాన్ నలు వైపుల నుండి గట్టి దాడులు చేయుచున్నాడు. ముస్లిములు ప్రత్యేకంగా అహ్మదీ ముస్లిములు, స్త్రీ, పురుషులు, నవయువకులు అందరు ధార్మిక విలువలను స్థాపించుటకు ప్రయత్నించనిచో మన రక్షణకు ఎలాంటి నమ్మకము లేదు. మనము సత్యమును గ్రహించి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు నచ్చచెప్పినను మనము పాటించనిచో ఇతరుల కంటే ఎక్కువ మనకు శిక్ష లభించును. మనము అంతరించిపోకుండా యుండదలచినచో ఇస్లామీ బోధనతో నమ్మకముగా ప్రపంచములో యుండవలసిన అవసరమున్నది. అభివృద్ధి చెందిన దేశములను అనుసరించుటలో మన జీవనము గలదని భావించకుము. వారి ప్రగతి చివరి దశకు చేరినది. ఇక వారి పనులు వారిని క్షీణతవైపు తీసుకెళు చున్నవి. ఇందుకు సంకేతములు వెలువడినవి. అల్లాహ్ తఆలా కోపమును వీరు ఆహ్వానించుచున్నారు. తమ వినాశనమును పిలుస్తున్నారు. కనుక వారి పద్ధతులను అవలంబించే బదులు మానవజాతి పట్ల సానుభూతితో వారికి సన్మార్గము చూపి వారిని రక్షించుటకు ప్రయత్నించుట మన కర్తవ్యము. వారు తమ ఖ్యాతివలన, ధర్మము నుండి దూరమైనందున కష్టమైనను వారు సంస్కరించుకొననిచో ప్రవర్తనలు, ధార్మిక విలువలను పాటించుచున్న జాతులు భవిష్యత్తులో ప్రపంచ ప్రగతిలో తమ పాత్ర పోషించును. నేనింతకు ముందు కూడా చెప్పినట్లు నవయువకులు అల్లాహ్ తఆలా బోధనలను గ్రహించవలసిన అవసరమున్నది. ప్రపంచము నుండి ప్రభావితులై దానిని అనుసరించే బదులు ప్రపంచమును తన వెనుక నడపవలసిన అవసరమున్నది. నేను ముసుగు, దుస్తుల గురించి మాట్లాడం మొదలు పెట్టినాను. దీని గురించి నేను ఎంతో విచారముగా చెప్పదలచిన విషయమేమనగా ఇస్లాం, అహ్మదియ్యత్ ప్రగతి కొరకు ముసుగు మాత్రమే అవసరమా ? ఈ బోధన కాలం చెల్లినది, మనము ప్రపంచముతో పోటీ పడదలచినచో ఈ విషయములను వీడవలెనని కొందరంటారు. నవూజుబిల్లాహ్. (అల్లాహ్ శరణము యాచించు చున్నాము) ఈ ప్రాపంచికుల వెనుక నడిచినచో, వీరి వలె జీవితము గడిపినచో ప్రపంచమును ఎదురించే బదులు స్వయముగా ప్రపంచములో మునిగిపోవుదురు. ప్రార్థనలు కూడ క్రమ క్రమంగా

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ



బాహ్య స్థితిలోనే యుండిపోవును. ఇంకేమైనా సత్కార్యములు యున్నను లేదా ధర్మమును పాటించవలసి యున్నను అది కూడ బాహ్య స్థితిలో యుండిపోవును. అనంతరం కాల క్రమేణ అది కూడా అంతమైపోవును.

కనుక అల్లాహ్ తఆలా ఏ ఆదేశమును కూడ సాధారణమైనదిగా భావించకూడదు. ఇది భయడపవలసిన స్థానము. అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిన ప్రతి విషయము ఇస్లాం ప్రగతి కొరకు అనివార్యమే. ముసుగు కఠినములు స్త్రీల కొరకు మాత్రమే లేవు. ఇస్లాం ఆంక్షలు మహిళల కొరకు మాత్రమే లేవు. పురుషులకు, స్త్రీలకు ఇద్దరికి ఆదేశము గలదు. మొదటగా పురుషులకు లజ్జత, తెర గురించి అల్లాహ్ తఆలా ఆదేశము గలదు. అల్లాహ్ తఆలా ఇట్లనెను.

قُلْ لِّلْمُؤْمِنِيْنَ يَغُضُّوْا مِنْ اَبْصَارِهِمْ وَيَحْفَظُوْا فُرُوْجَهُمْ ۭ ذٰلِكَ اَزْكٰى لَهُمْ ۭ اِنَّ اللّٰهَ خَبِيْرٌۢ بِمَا يَصْنَعُوْنَ

(అన్నూర్:31) అనగా తమ దృష్టిని క్రిందికి పెట్టమని, తమ గుప్తాంగములను కాపాడవలెనని విశ్వాసులకు చెప్పివేయుము. వారి కొరకు ఈ విషయము చాలా పవిత్రతకు కారణము. వారు చేయునదంతయు అల్లాహ్ నిశ్చయముగా సదా ఎరుగును.

తమ చూపు క్రిందికి పెట్టమని మొదట పురుషులను అల్లాహ్ తఆలా ఎందుకు ఆదేశించినాడు ? ఎందుకనగా ذلک ازکی لھم ఇది వారి పవిత్రత కొరకు అనివార్యము. పవిత్రత లేనిచో దేవుడు లభించడు. అందుకే స్త్రీల ముసుగు కంటే ముందు మీ భావములు హద్దులు దాటకుండా యుండుటకు పురుషులకు ఇది మంచిదని తెలిపెను. స్త్రీలను కన్నులార్పకుండా చూడడం, వారి ఆలోచనలోనే నిమగ్నం కావడం, చెడు సినిమాలు చూడడం, అపరిచిత స్త్రీలతో ఫేస్ బుక్ లేదా మరేదైన అంతర్జాల మాధ్యమాల ద్వారా సంభాషించడం మొ॥నవి అపవిత్ర మార్గాలు. అందు కోసమే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ అంశంను గూర్చి ఎన్నో చోట్ల సవివరముగా ఉపదేశించిరి:

"ఇది దైవ వాక్కు. ఇందులో అతి సూక్ష్మ విషయాలను గూర్చి, ఎంతో వివరముగా మన ప్రతి వాక్కును గూర్చి, ప్రతి ఆచరణ గూర్చి, ప్రతి కదలికను గూర్చి, ప్రతి విశ్రాంతి ఘడియను గూర్చి, నిర్ధారించి పటిష్టము చేయబడిన హద్దులను గూర్చి తాను మనకు బోధించినాడు. మానవ సాంప్రదాయమునుగూర్చి, పవిత్ర తేజస్సును పొందు మార్గమును కూడ మనకు చూపెను. అతడే మన కన్నులు, చెవులు, నాలుక వంటి జ్ఞానేంద్రియాలను పదిలపర్చుకోవడం కోసం ఉత్తమమైన ఆదేశాన్ని ఇచ్చెను. **" ఖుల్ లిల్ మూమినీన యఘుజ్జూ మిన్ అబ్ సారిహిం వ యా అఫుజూ ఫురాజ హుం జాలిక అజ్కా లహుం"** అనగా విశ్వాసులు తమ కన్నులను, చెవులను మరియు జననాంగాలను అపరిచితుల నుండి కాపాడుకోవలెను. అంతేగాకా ప్రతి అజ్ఞానత్వం నుండి, ప్రతి అనవసర విషయాల నుండి, ప్రతి దుశ్చర్య నుండి దూరం ఉండవలెను. ఈ విధానము అంతర్గత పరిశుద్ధతకు మూలమవును. అనగా వారి హృదయాలు రకరకాల మనో వాంచల నుండి దూరం ఉండవలెను. ఎందుకనగా మనో వాంచనలకు రెచ్చగొట్టు ఈ శక్తులే వివిధ తప్పుడు పనులు చేయుటకు ప్రేరేపించును. అందుకే పవిత్ర ఖుర్ఆన్ అపరిచిత వ్యక్తుల నుండి దూరం ఉండవలెనని, అపవిత్ర మార్గాల నుండి దూరం ఉండాలని ఎంత ఖచ్చితముగా తెల్పి చెప్పినదో ఒక్కసారి చూడండి. "

(బరాహీనే అహ్మదీయ్య, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 209, అనుబంధము)

ఓర చూపులను గూర్చి వివరిస్తూ మరొక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లుతెల్పిరి:

"అపరిచిత వ్యక్తులను ఓర చూపులతో చూడకుండా ఇతర చూడవలసిన వస్తువులను చూడడంను అరబి భాషలో ఘజే బసర్ అంటారు. అనగా ఓరచూపుతో చూడకూడని వాటిని ఓరచూపుతో చూడడం. పూర్తిగా చూడకపోవడం. పూర్తి దృష్టితో చూడు వస్తువులను కన్నులు అప్పగిచ్చి పదే పదే చూడడం. దీనినే అరబి భాషలో ఘజే బసర్ అంటారు. తమ హృదయమును పవిత్రముగా కాపాడుకోవాలనుకునే సజ్జనులు జంతువుల వలే తమ చూపులను అనవసరముగా అటు ఇటు త్రిప్పరాదు. ఈ సమాజంలో అతనికి ఓర చూపుల నుండి తనను తాను రక్షించుకొనుటకు ప్రయత్నించుకోవాలి. ఇది ఎంతటి శుభప్రదమైన అలవాటు అనగా అతని ఈ బాహ్య అలవాటు ఒక ఉత్తమ లక్షణముగా మార్పు చెందును. ఆ విధముగా అతని జీవనశైలిలో కూడ ఎలాంటి మార్పు చోటు చేసుకోదు. ఈ ఉత్తమ లక్షణమునే ఎహ్సాన్ మరియు ఇఫత్ అని కూడ అందురు.

**Fazal Homeo Clinic**
*Dr.K.Mahboob Saheb*
M.Sc.D.H.Sc,L.L.B.
**CONSULTANT HOMEOPATH**
**Cpecialist in the Treatment of Chronic Diseases, Kidney Stones, Fits, Mental Diseases.**
**20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI**

(ఇస్లాం ఉసూల్‌కి ఫిలాసఫి, రుహాని ఖజాయిన్ 10, పుట 344)

మరొక చోట ఈ విషయమును పూర్తి వివరణతో ఈ విధముగా తెల్పిరి:

అపరిచిత వ్యక్తుల పూర్తి రూపురేఖలు, కామ వాంచలు ఉద్భవించు ప్రాంతాలు కనిపించని విధముగా, ఇతరుల ముఖముపై సూటిగా చూపు పడునట్లుగా కాకుండా తమ చూపును క్రిందికి మళ్ళించుకొమ్మని విశ్వాసులకు తెల్పుము. అది కామ వాంచతోగాని, లేక మరే ఇతర వాంచతోగాని తమ కన్నులను పూర్తిగా తెరిచి అపరిచిత వ్యక్తులను చూడరాదనే విషయమును గుర్తుంచుకోవాలి. ఎందుకనగా అలా చూడడం వలన చివరికి వారు తప్పటడుగులు వేయుదురు. కట్టుదిట్టం లేని కంటి చూపు పవిత్రతను కాపాడలేదు. చివరికి పరీక్షల సమయం ఎదురవుతుంది. కంటి చూపు పవిత్రముగా లేనంత వరకు మనస్సు పవిత్రముగా ఉండదు. ఒక సత్య అన్వేషకుడు చేరుకోవలసిన పవిత్ర స్థానమునకు అతడు చేరుకోలేడు. ఈ సూక్తిలో తెల్పబడిన మరో అంశం ఏమిటనగా, ఏయే భాగాల నుండి చెడు ప్రవేశించునో ఆయా శరీర రంధ్రాలన్నింటిని కాపాడుకోవాలి. ఈ సూక్తిలో పేర్కొనబడిన రంధ్రములనగా జననాంగాలతో పాటు, కన్నులు, చెవులు, ముక్కు కూడ వర్తించును. ఇప్పుడు చూడండి ఈ బోధనలన్ని ఎంతటి ఘనతను కల్గియున్నాయి. ఎంతటి ఉత్తమ స్థాయికి చేరుకొని యున్నాయి. అవి ఏ అంశంలో కూడ అసందర్భముగా గాని, హెచ్చుతగ్గులుగా గాని ఒత్తిడి చేయలేదు. చాలా వివేకముతో న్యాయమును దృష్టి యందుంచుకొని బోధించడం జరిగినది. అంతే గాకా పదే పదే సూటిగా చూడకూడదనే ఆదేశమును ఈ సూక్తిలో పఠించు వారు ఈ ఆదేశము ద్వారా ప్రజలు ఏ సమయంలో కూడ తప్పటడుగులు వేయకూడదని, స్త్రీలలో, పురుషులలో ఎవరు కూడ ఎలాంటి ఉపద్రవమునకు గురి కాకూడదనే ఉద్దేశంతో ఆదేశించబడినదని గ్రహించుదురు.

(తర్యాకుల్ ఖులూబ్, రూహాని ఖజాయిన్ 15, పుట 164, 165)

ఇది ఇస్లాం యొక్క బోధన. ముందుగా పురుషులను అన్ని విధాలుగా నిబంధనలకు కట్టుబడి చేసి, ఆ తరువాత పురుషులు జాగ్రతలు పాటించినా కూడ మీరు ముసుగును పాటిస్తూ, మిక్కిలి జాగ్రత వహించాలని స్త్రీలను ఆదేశించడమైనది. పూర్తిగా నిర్లజ్జత ఉన్న ఈ దేశములో ముసుగు అవసరం లేదని మనము ఎలా చెప్పగలము. ముసుగులేని తనం, అతి మిత్రుత్వం చాలా చెడులకు దారి తీయును. వాటినుండి తమను తాము రక్షించుకొనుటకు చాలా వరకు జాగ్రత్తలు తీసుకోవలెను. ఒకవేళ మహిళలకు పురుషులతో కలసి ఈత కొట్టుటకు అనుమతి లేకున్నచో పురుషులు కూడ మహిళలతో కలసి ఈత కొట్టుటకు అనుమతి లేదని తెలుస్తున్నది.

కావున ఈ నిబంధనలు కేవలం మహిళలకే గాకా పురుషులకు కూడ గలవు. మహిళలను చూడగానే తమ చూపును క్రిందికి మరల్చుకొమ్మని పురుషులను ఆదేశించి మహిళల గౌరవమును కాపాడినది. అందుకే ఇస్లాం యొక్క ప్రతి ఆదేశము వివేకంతో కూడినది, పాపాల నుండి కాపాడునది.

గత జర్మని జల్సాలో నేను మహిళల ప్రాంగణములో స్త్రీ, పురుషుల మధ్య గల వ్యత్యాసాలను , వారి బాధ్యతలను గూర్చి అనగా వారు చేయవలసిన

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము**

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْاَقَاوِيْلِ ۔ لَاَخَذْنَا مِنْهُ بِالْيَمِيْنِ ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِيْنَ

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతనిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

దిన చర్యలను గూర్చి మరియు మహిళల హక్కులను గూర్చి ప్రసంగించాను. ఆ సమయంలో ఒక జర్మన్ మహిళ నా ప్రసంగమును పూర్తిగా ఆలకించిన పిదప తమ అభిప్రాయమును వారిట్లు తెల్పిరి: "ఇస్లాం మహిళల హక్కులను హరించి వేస్తున్నదని నేను ముందుగా భావించేదానిని, కాని నేడు నేను మీ ప్రసంగంను ఆలకించిన తరువాత ఇస్లాం మహిళల హక్కులను, వారి గౌరవ మర్యాదలను చాలా క్రింది స్థాయి నుండి నిలబెట్టినదని, స్థాపించినదని గ్రహించాను."

కావున ఏ అహ్మదీ అమ్మాయిగాని, అబ్బాయిగాని ఏ విధముగా కూడా మనస్థాపానికి గురి కావలసిన అవసరం లేదు. ఇస్లాం బోధనయే ప్రపంచమును శాంతియుతంగా చేయును, అల్లాహ్ తఆలా వైపు ఆహ్వానించును. ఇస్లాం బోధనను గ్రహించి, దానిని పాటించకుండా మరో గత్యంతరం లేదని ప్రపంచము ఒకరోజు తప్పక భావించును. మీరు తమ చూపును క్రిందికి మరల్చి స్త్రీ గౌరవమును స్థాపించమని పురుషున్ని ఆదేశించిన తరువాత, మహిళలకు కూడ మీరు మీ చూపును క్రిందికి మరల్చుకొని, ఎలా ముసుగు వేసుకోవాలో, ఎవరెవరి ముందు వేసుకోవాలో స్త్రీలకు వివరంగా ఆదేశించెను. ఈ విషయములను మీరు పాటించినచో విజయము పొందుదురు. ముసుగు, లజ్జత మీ విజయానికి సోపానమని, వీటి ద్వారా మీ ఇరులోకాలు సంరక్షించబడుతాయని అల్లాహ్ తాలా ఈ క్రింది సూక్తిలో తెలుపెను.

وَقُلْ لِّلْمُؤْمِنٰتِ يَغْضُضْنَ مِنْ اَبْصَارِهِنَّ وَيَحْفَظْنَ فُرُوْجَهُنَّ وَلَا يُبْدِيْنَ زِيْنَتَهُنَّ اِلَّا مَا ظَهَرَ مِنْهَا وَلْيَضْرِبْنَ بِخُمُرِهِنَّ عَلٰى جُيُوْبِهِنَّ وَلَا يُبْدِيْنَ زِيْنَتَهُنَّ اِلَّا لِبُعُوْلَتِهِنَّ اَوْ اٰبَآئِهِنَّ اَوْ اٰبَآءِ بُعُوْلَتِهِنَّ اَوْ اَبْنَآئِهِنَّ اَوْ اَبْنَآءِ بُعُوْلَتِهِنَّ اَوْ اِخْوَانِهِنَّ اَوْ بَنِيْٓ اِخْوَانِهِنَّ اَوْ بَنِيْٓ اَخَوٰتِهِنَّ اَوْ نِسَآئِهِنَّ اَوْ مَا مَلَكَتْ اَيْمَانُهُنَّ اَوِ التّٰبِعِيْنَ غَيْرِ اُولِي الْاِرْبَةِ مِنَ الرِّجَالِ اَوِ الطِّفْلِ الَّذِيْنَ لَمْ يَظْهَرُوْا عَلٰى عَوْرٰتِ النِّسَآءِ وَلَا يَضْرِبْنَ بِاَرْجُلِهِنَّ لِيُعْلَمَ مَا يُخْفِيْنَ مِنْ زِيْنَتِهِنَّ وَتُوْبُوْٓا اِلَى اللّٰهِ جَمِيْعًا اَيُّهَ الْمُؤْمِنُوْنَ لَعَلَّكُمْ تُفْلِحُوْنَ (النور:32)

విశ్వాస స్త్రీలతో ఇట్లనుము: "తమ దృష్టిని క్రిందికి పెట్టుడు, తమ గుప్తాంగములను కాపాడుకొనుడు, తమ అలంకరణను, స్వయముగా వ్యక్తమగునది తప్ప వ్యక్త పరచకుడు. తమ మెడలో పరికిణులు వేసుకొనుడు. తమ అలంకరణను తమ భర్తల కోసం గాని, తమ తల్లి దండ్రులకు గాని, తమ భర్తల తల్లిదండ్రులకు గాని, తమ కుమారులకు గాని, తమ భర్తల కుమారులకు గాని, తమ సోదరులకు గాని, తమ సోదరుల కుమారులకు గాని, తమ సోదరీల కుమారులకు గాని, తమ స్త్రీలకు గాని, తమ ఆధీనములోనున్న (శారీరక అవసరములు లేని) సేవకులు గాని, స్త్రీల గుప్తాంగముల జ్ఞానములేని బాలురు గాని, వీరికి తప్ప మరెవ్వరి ముందు వ్యక్తపర్చకుడు. వారు (స్త్రీలు ) తమ అలంకరణలో నుండి దాచి పెట్టునది బహిర్గత మగునట్లు తమ పాదములు (భూమిపై) మోపరాదు". ఓ విశ్వాసులారా! మీరు విజయులగుటకు మీరందరు అల్లాహ్ వైపు క్షమాపణ కోరుచూ మోకరిల్లుడు.

తమ చూపులను క్రిందికి మరల్చుకొని, తమ మెడలపై పరికిణి వేసుకున్నప్పుడే మహిళల గౌరవంనకు, శీలంనకు రక్షణ కల్గును. పురుషుల చూపులు, మహిళల చూపులు క్రిందికే ఉండాలి. అభివృద్ధి చెందిన దేశాలలో మహిళల గౌరవ మరియు శీలపు రక్షణ ప్రామాణికము పూర్తిగా మారిపోయినది. అపరిచిత వ్యక్తుల అక్రమ సంబంధాలు యువతి, యువకుల ఇష్టాను సారం కొనసాగినచో అది వ్యభిచారముగా పేర్కొనబడదు, ఒకవేళ వారి ఇష్టానికి వ్యతిరేకముగా జరిగినచో అది వ్యభిచారముగా పరిగణించబడుచున్నది. ఇలాంటి దిగజారుడు పరిస్థితులు ఎదురవుచున్నప్పుడు ఒక విశ్వాసి అల్లాహ్ శరణులోకి వచ్చుటకు అధికముగా దుఆలు చేయాలి, తమ వంతుగా ప్రయత్నించాలి. ఇస్లాం బోధనలపై ఆరోపణలు చేయువారు స్త్రీలకు ముసుగులను పాటింపజేస్తూ వారి హక్కులను హరిస్తున్నారని వాదిస్తుంటారు. అలాంటి వారి వాధనల వలన పరిపక్వం చెందిన యువతులు ప్రభావితులు అవుతుంటారు. ఇస్లాం బోధనల దృష్ట్యా ముసుగు అనగా మహిళలను జైలులో బంధించడం లేదా వారిని గృహములో బంధించడం అని అర్థం కాదు. కేవలం తమ లజ్జతను కాపాడుకోవడమే.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక చోట ఇట్లనిరి:

"నేటి రోజులలో ముసుగుపై దాడులు చేయబడుచున్నవి. ఇస్లాం ముసుగు అనగా కారాగారము కాదని వీరు అర్థము చేసుకోరు. పర స్త్రీ, పర పురుషులు పరస్పరం చూసుకోకుండా ఒక తెర అని వీరికి తెలియదు. తెర యున్నచో తప్పటడుగులు వేయకుండా యుందురు. ఒక పర స్త్రీ, ఒక పర పురుషుడు ఇద్దరు విచ్చల విడిగా కలుసుకుంటున్నప్పుడు వారిలో కోరికలు కలగకుండా ఎలా ఉండును?. వాటి వలన వారు తప్పటడుగులు వేయకుండా ఎలా ఉండగలరు? న్యాయబద్ధత గల వ్యక్తులు సమాధానం ఇవ్వగలరా?. అనగా పర స్త్రీ, పర పురుషుడు ఒకే ఇంట్లో ఉంటూ, తలుపులు మూసుకున్నను ఎలాంటి తప్పులేదని భావించడమే గాకుండా గర్వముగా చెప్పుకునే జాతులను కూడ కొన్ని సందర్భాలలో మనము చూస్తూనే ఉంటాము, వాటిని గూర్చి వింటూనే ఉంటాము. ఇలాంటి చెడు ప్రభావములను అడ్డుకోవడానికి మరియు తప్పటడుగులు వేయకుండా ఉండడానికి ఇస్లాం ధర్మము ఇలాంటి చేష్టలకు అనుమతి కల్పించలేదు. పైగా ఇలా పర స్త్రీ, పర పురుషుడు కలసి యున్న చోట మూడవ వ్యక్తి షైతాన్ ఉండునని హెచ్చరించెను. నేడు ఇలాంటి అశ్లీల విద్యా విధానం వలన యూరప్ అనుభవిస్తున్న ఈ దుష్ప్రభావములను గూర్చి ఒక్కసారి ఆలోచించుము. కొన్ని చోట్ల సిగ్గుపడే విధముగా వేశ్యల వలే జీవితము గడుపుచున్నారు. ఇది వారి బోధనల ప్రతిఫలము. ఒకవేళ ఏదేని వస్తువును ఇతరులు అపహరించకుండా కాపాడదలచినచో దానిని పదిలపర్చుకొనుము. అలా కాకుండా జాగ్రత పడకుండా అందరు అమాయకులే అని వదిలిపెట్టినచో ఒక రోజు తప్పక అది నాశనమగును. స్త్రీ, పురుషులను వేరు వేరుగా ఉంచుతూ, వారిని తప్పటడుగుల నుండి కాపాడు ఇస్లాం బోధనలు ఎంత పవిత్రమైనవో చూడండి. నేడు యూరప్ ప్రజలు ప్రతి రోజు పరస్పరం తగువులాడుకొంటున్నట్లుగా, ఆత్మ హత్యలు చేసుకుంటున్న విధాముగా మానవుని జీవితంను అశాస్త్రీయముగా, ఇరుకుగా చేయలేదు. నేడు కొందరు ఉన్నత కుటుంబికుల స్త్రీలు కూడ వేశ్యల వలె జీవితం గడుపుటకు గల కారణం పర స్త్రీలను చూడవచ్చుననే అనుమతికి ప్రతిఫలం.

(మల్ఫూజాత్ 1, పుట34-35, ప్రచురణ 1985, లండన్)

మరల ముసుగు ధరించు విధానమును గూర్చి తెల్పుచూ వారు (అ) ఇట్లు తెల్పిరి:

"విశ్వాసం గల స్త్రీలతో ఇట్లు తెల్పుము, వారి చూపులు కూడ పర పురుషులపై పడకుండా జాగ్రత తీసుకోవలెను. వారి మాటలు కూడ వినకూడదు. అనగా వారి భావోద్రేక సంభాషణలను వినకూడదు. అంతేగాకా వారు వ్యక్త పర్చకూడని భాగమునంతయు ముసుగుతో కప్పి పుచ్చుకోవలెను. వారి సౌందర్యవంతమైన అవయవాలను పర పురుషులకు కనిపించకుండా జాగ్రత తీసుకోవలెను. వారు తమ పరికిణిని మెడపై భాగం నుండి చాతిని కప్పుకొనుచూ తలపైకి తీసుకరావలెను. అనగా మెడ భాగం, రెండు చెవులు, తల, చాతి వరకు మొత్తం ముసుగుతో నిండి యుండవలెను. అంతేగాకా వారు తమ పాదాలను నాట్యమాడు వారివలే భూమిపై మ్రోపరాదు. ఇది ఎంతటి ఉపాయకరమైన మార్గమనగా వీటిని ఆచరించడం వలన తప్పటడుగులు వేయకుండా కాపాడుకోవచ్చును."

(ఇస్లాం ఉసూల్‌కీ ఫిలాసఫి రూహాని ఖజాయిన్ 10, పుట 341-342)

ఇచట తెల్పు మరో విషయం ఏమిటనగా, మేము సింగారించుకొంటాము, ఒకవేళ మా ముఖమును ఎవరికి కనబడకుండా ముసుగు ధరించినచో మా సింగారమంతయు అసౌందర్యముగా మారుతుంది. ఇలాంటి పరిస్థితులలో మేము ఎలా ముసుగు వేసుకోవాలని కొందరు స్త్రీలు సాధారణముగా ప్రశ్నిస్తుంటారు. ఇందుకు సమాధానం ఏమిటనగా ముందుగా మీరు సింగారించుకోకూడదు. ఒకవేళ సింగారించుకో దలచినచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సూచించిన ముసుగు ప్రామాణికమును దృష్టియందుంచుకొని సింగారించుకోవాలి. మొత్తానికి సింగారించుకున్న తరువాత కూడ ముసుగు తప్పక ధరించవలెను. అయినా అల్లాహ్ తాలా ఆదేశానుసారంగా నడుచుకుంటూ తమ సింగారాన్ని కప్పి పుచ్చుకుంటారా? లేక ప్రపంచమునకు తమ సింగారమును చూపించుటకు ముసుగును వదిలి వేయుదురా?. వారే నిర్ణయించుకోవాలి.

ఎవరి వద్ద సౌందర్యమును బహిర్గతము చేయవచ్చునో వివరంగా తెలుపబడెను. సమీప బంధువులు, సోదరులు, సోదరీమణులు, భర్త, తండ్రి, తల్లి, వారి పిల్లలతో ముసుగు ధరించవలసిన అవసరం లేదు. మేకప్ వారి ముందు చేసుకోవచ్చును. కాని బయట కాదు. దీని వివరణ అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇచ్చియున్నాడు. బంధుత్వములను ప్రస్తావించినాడు. స్వయముగా బహిర్గతమయ్యే సౌందర్యము అనగా ముఖము, ఎత్తు, శరీర ఆకృతి మొ॥. వారి ముందట టైట్ జీన్, బ్లౌజ్ ధరించడం భావ్యము కాదు. వారి ఎదుట పల్చటి దుస్తులు ధరించుట కాదు. ఈ ముసుగు సమీప బంధువుల కొరకు కూడా.

మరో విషయము నేను మురబ్బీలకు, వారి భార్యలకు కూడా చెప్పదలచినాను. వారు తమ దుస్తులు, తమ చూపుల విషయములో చాలా జాగ్రత్త పాటించవలెను. వారి ఉదాహరణను జమాఅత్ చూడును. ముబల్లిఘ్, మురబ్బి భార్య కూడా మురబ్బియే. ఆమె తన ప్రతి విషయములో ఆదర్శంగా యుండవలెను. మన పురుషులు కూడా స్త్రీలు కూడా సభ్యత గురించి గొప్ప ప్రమాణాలను స్థాపించువారగుదురు గాక! ఇస్లామీయ ఆదేశములను అన్ని విధాలా మనము పాటించువారమగుదుము గాక! (ఆమీన్).

★★★★★




**EDITOR**
SYED RASOOL NIYAZ
**SUB EDITOR:** MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday 16, FEB 2017 Issue No. 7

**MANAGER**
NAWAB AHMAD
Tel : (+91)-1872-224757
Mobile. : (+91) 94170-20616
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-








(కుడి నుండి ఎడుమకు) 122వ జల్సా సాలాన ముగింపు ప్రసంగము తరువాత దుఆ చేయిస్తూన్న హుజూర్ అన్వర్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ 5 వ ఖలీఫా గారు, వేదికపై నుండి దుఆలో పాల్గొన్న గౌ॥ ఖారి నవాబ్ అహ్మద్ గారు, మేనేజర్ బదర్ ఖాదియాన్. గౌ॥ ముహ్మద్ అజ్మతుల్లా ఘోరి గారు, హైద్రాబాద్ జిల్లా అధ్యక్షులు. గౌ॥ షేక్ ఇస్మాయిల్ గారు, ముఅల్లిమ్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మరియు జిల్లా ఖాయిద్ ఖమ్మం. మరియు ఇతర ప్రముఖులు. జల్సా ప్రాంగణంలో నుండి దుఆలో పాల్గొన్న సభికులు.

అని సమాధానం ఇచ్చిరి. అతని హస్తమే నా హస్తము అని అల్లాహ్ తాలా తెల్పిన వ్యక్తిలో ఇంత దైవ భీతియా!. మరల ఇట్లనిరి, అల్లాహ్ తాలా పట్ల ఎవ్వడు కూడ అవిధేయత చూపకూడదు, అతనితో అనుబంధమును వీడరాదు.

ప్రపంచములో ఆధిపత్యము లభించగానే ప్రజలు ఫిరౌన్‌గా మారుతుంటారు, కాని పరిపూర్ణ మానవుని ఉదాహరణ చూడుము. ఏ పట్టణమైతే వారిపై దౌర్జన్యము చేసి వారిని అక్కడి నుండి వెళ్ళునట్లు చేసినదో, ఇస్లాంను నామ రూపాలు లేకుండా చేయుటకు ప్రయత్నించినదో, ఆ పట్టణముపై అల్లాహ్ విధి వలన విజయ ఢంఖ మ్రోగించినప్పుడు, వారు ఏవిధముగా ఆ పట్టణములోకి ప్రవేశించినారో చూడుము. చరిత్ర ఇందుకు సాక్ష్యముగా నిలిచినది, వారు (స) విజయము సాధించిన తరువాత ఆ పట్టణములోకి ప్రవేశించినప్పడు ఆ రోజు వారికి ఎంతో సంతోషకరమైన రోజు, అయినా కూడ వారు (స) దైవానుగ్రహములను బహిర్గము చేయుటలో కూడ అత్యంత ఉత్తమమైన వినయమును ప్రదర్శించిరి. అల్లాహ్ తాలా వారిని ఎంత ఎత్తుకు చేర్చినచో, వారు (స) అంతే అధిక వినయమును ప్రదర్శించేవారు. వారు ఎంతగా వినయంను చూపిరనగా వారు (స) తమ తలను ఎంతగా వంచినారనగా, వారి (స) తల తమ ఒంటే యొక్క మెడపై భాగమునకు తగులు చుండెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాపై విజయం సాధించినప్పడు కష్టాలలో ఉన్నప్పడు శిరస్సువంచి మోకరిల్లినట్లుగా వారు (స) శిరస్సు వంచిరి.

హుజూర్ అన్వర్ మరల ఇట్లు తెల్పిరి: హుజూర్ (స) గారి విశిష్టతలను గూర్చి ఎన్ని సమావేశాలలో వివరించిన కూడ వారి విశిష్టతలు పూర్తి కాలేవు. వారి ఉత్తమమైన విశిష్టతలలో ఒక విశిష్టత ఏమిటనగా, వారి మార్గ దర్శనం, వారి ధాన గుణం. దానిని గూర్చి సంక్షిప్తముగా తెలుపగలను. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను మించి ధాన ధర్మాలు చేయువారిని మరెక్కడ చూడలేదని అనుచరవర్గం తెల్పిరి. హదీసులో ఈ విధముగా గలదు. హుజూర్ (స) ను అనేక మంది అన్సారులు ధాన ధర్మాలు చేయమని అడిగిరి. అందుకు హుజూర్ (స) వారికి ఇచ్చి పంపిరి. మరల ప్రశ్నించగా, మరల ఇచ్చి పంపిరి. ఇలా ప్రశ్నించిన వారందరికి ఇచ్చి పంపసాగిరి, చివరికి వారి వద్ద ఏమియు మిగల లేదు. అందుకు హుజూర్ (స) ఇట్లు తెల్పిరి. నా వద్ద ఉన్నదంతయు మీకు పంచిపెట్టినాను. ఒకసారి హుజూర్ (స) 90 వేల దిరహాంలను పంచిపెట్టిరి. ఒక కనుమతో నిండిన మేకల మందను కూడ వారు (స) ఒక్కరోజులోనే పంచిపెట్టిరి. బెహరీన్ నుండి వచ్చిన సంపదను కూడ మస్జిద్‌లో రాసులుగా పోసి నమాజ్ తరువాత పంచిపెట్టిరి. కొన్ని సందర్భాలలో అడవి మనుషులు కూడ చాలా కఠినముగా అడుక్కునే వారు అయిన కూడ వారిని క్షమించి వారికి తగినంత ఇచ్చి పంపేవారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మరల ఇట్లు తెల్పిరి: ప్రవక్తలపై అప్పడప్పడు కష్టకాలం, అప్పడప్పడు విలాసవంతమైన కాలం కూడ వచ్చును. ఫలితముగా వారి ఔధార్యము బహిర్గతమగును. ఆధికారము, అంగ బలం ఉన్నప్పడే క్షమించడం గొప్ప విశిష్టత. బలహీనత, అధికారం రెండు ఉన్న సమయంలో రెండింటి విశిష్టతలు కూడ బహిర్గత మవును. ఈ విశిష్టతలలో అందరి కన్న ఉత్తములు మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు. వారిపై రెండు సమయాలు వచ్చినాయి.ఫలితముగా వారి విశిష్టతలన్నియు సుర్యుని తేజస్సు వలే బహిర్గతమైనవి.

కృతజ్ఞతా భావం ఒక ప్రత్యేక విశిష్ట లక్షణం. అందుకు ఉన్నతమైన ప్రామాణికము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శవంతమైన జీవితంలో మనకు కనిపించును. దేవుని కృతజ్ఞతా విషయంలో, అతని దాసుల కృతజ్ఞతా విషయంలో వారు ఒక ప్రత్యేక ప్రామాణికమునే సృష్టించిరి. వారు (స) వర్షాకాలపు ప్రారంభపు వర్షపు నీటి చుక్కను తమ నాలుకపై తీసుకొని దేవుని కృతజ్ఞత తెలుపు విధానంలో ఇదొక విధానమని తెల్పేవారు. హుజూర్ (స) గారి భోజనం చాలా సాధారణముగా ఉండేది. వారు (స) సాధారణ దుస్తువులు ధరించేవారు. అయినా కూడ వారు ఆ విధానమునే కృతజ్ఞతా విధానమని తెల్పేవారు. ఒకసారి మీ పాపములన్ని క్షమించబడినాయని తెల్పినా కూడా ఎందుకు మీరు రోధిస్తూ నమాజ్‌లు సల్పినారని ప్రశ్నించగా, నన్ను క్షమించిన నా దేవునికి నేను కృతజ్ఞతలు తెల్పుకోకూడదా? అని సమాధానం నిచ్చిరి.

హుజూర్ (స) దైవదాసులకు తెలుపు కృతజ్ఞత ప్రామాణికము ఎలా ఉండునో అది కూడ చూడుము. హజ్రత్ అబూబకర్ (ర) హుజూర్ (స) మిత్రులు. ఒకసారి హజ్రత్ అబూబకర్ (ర)ని గూర్చి హుజూర్ (స) గారిని ప్రశ్నించగా, అబూబకర్ అందరి కన్న నాపై ఎక్కువ ఉపకారం చేసినారని సమాధానం ఇచ్చిరి.. హుజూర్ (స) పై ఉపకారము ఎవరు చేయుదురు. అది కేవలం సేవచేయు వారి భాగ్యము గానే భావించ వచ్చును. అయినా కూడ వారికి కూడ కృతజ్ఞత తెల్పేవారు. ఒక సందర్భమున హజ్రత్ ఆయిషా (ర) హుజూర్ (స) గారిని మీరు పదే పదే హజ్రత్ ఖదీజ (ర) గారిని ఎందుకు గుర్తుచేసుకుంటున్నారు, వాస్తవానికి వారి కన్న ఎందరో మంచి వారిని అల్లాహ్ తాలా మీకు శ్రీమతులుగా అందించినాడు కదా? అని ప్రశ్నించగా, హుజూర్ (స) హజ్రత్ ఖదీజ (ర) గారి విశిష్టతలను గూర్చి వివరించిరి. వాటిని గుర్తు చేసుకుంటూ ఎల్లప్పడు కృతజ్ఞతలు తెలుపేవారు.

నజాషి చక్రవర్తి ఉపకారములను కూడ హుజూర్ (స) ఎల్లప్పడు గుర్తుచేసుకునే వారు. మరియు తమ ఆచరణల ద్వారా, వాక్కుల ద్వారా కృతజ్ఞతలను కూడ తెలుపేవారు. ఒకసారి ఒక బృంధం నజాషి నుండి హుజూర్ (స) గారి వద్దకు చేరుకోగా, హుజూర్ (స) స్వయంగా వారిని ఆహ్వానించుటకు వేచి యుండిరి. అంతేగాకా మన అనుచర వర్గమును నజాషి చాలా గౌరవించేవారు. కావున వారి ఉపకారమునకు ఋణం తీర్చుకొనుచున్నానని తెలుపేవారు.

ఉత్తమ లక్షణాలను ప్రదర్శించుటలో కూడా వారు (స) ఎంతో ఆదర్శమును చూపిరి: హజ్రత్ హఫ్సా (ర) ఎత్తు తక్కువ విషయమును గూర్చి, ఒకసారి హజ్రత్ ఆయిషా (ర), ఏవో పదములు పలుకగా, ఒకవేళ ఆ పదాలను సముద్రములో కల్పినచో సముద్రము కూడ చెదుగా మారునని హుజూర్ (స) హెచ్చరించిరి

పొరుగు వారితో మర్యాదగా ప్రవర్తించవలెనని కూడ బోధించిరి. నేను మంచి వాడనని నాకు ఏలా తెలుస్తుందని ఒకరు హుజూర్ (స) ను ప్రశ్నించగా, నీ పొరుగు వారు నీ గూర్చి మంచివాడవని పోగిడినచో నీవు మంచివాడవు, ఒకవేళ చెడ్డవాడివని అనుకుంటున్నచో నీవు చెడ్డవాడివని గుర్తించమని సమాధానం ఇచ్చిరి. ఈ ప్రామాణికమునే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తమను విశ్వసించు వారిలో కూడ చూడదలచిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లు తెల్పిరి: ఒక వ్యక్తి తన ఉనికి ద్వారా, తన లక్షణాల ద్వారా, తన సుగుణాల ద్వారా, తన ఆచరణల ద్వారా, తన ఆలోచనల ద్వారా, నది ప్రవాహం వలే ఉరకేలిస్తున్న తన ఆధ్యాత్మిక మరియు పవిత్ర శక్తుల ద్వారా వివేకవంతుడని తన విజ్ఞానం ద్వారా, ఆచరణల ద్వారా, సత్యత ద్వారా, స్థిరత్వం ద్వారా నిరూపించినచో అతడు పరిపూర్ణ మానవుడగును. అలాంటి మానవుడు, అందరి కన్న పరిపూర్ణుడు, మానవులలోనే సంపూర్ణుడు, ప్రవక్తలలోనే ఉన్నతుడు, శ్రేష్టమైన శుభములతో వచ్చెను. వారి రాక, ఆధ్యాత్మిక జీవితమునకు, పుణ్యపాపములకు మూలమవగా, ప్రపంచములో ప్రథమ ప్రళయు కాలం ప్రారంభమయ్యేను. నిర్జీవస్థితిలో గల ఒక ప్రపంచమంతయు వారి రాక వలన జీవం పోసుకున్నది. ఆ శుభప్రదమైన ప్రవక్త, ప్రవక్తలకు నాయకుడు, పుణ్యాత్ములకు మార్గదర్శకుడు, సందేశహరుల సంఘటికులు , పూజ్యనీయులు హజ్రత్ ముహ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారు. ఓ దైవమా! ఆ ప్రియతమ నాయకునిపై ప్రపంచము సృష్టించబడినప్పటి నుండి ఇంతవరకు ఎవరిపై కురిపించని సలాములు, దురూదులు వారిపై కురిపించుము. ఒకవేళ ఇంతటి మహోనత్తుడైన మన ప్రవక్త ఈ ప్రపంచములో అవతరించకున్నచో, వారి కన్న ముందు అవతరించిన్న చిన్న స్థాయి గల ప్రవక్తలు ఉదా॥ యూనుస్, అయ్యూబ్, మరియమ్మ కుమారుడైనా ఏసు, మలాకి, యహయా, మరియు జకరియ్యా, వంటి ప్రవక్తలు, ఒకవేళ వీరందరు దేవుని ప్రేమికులు, పావనులు, అతని అనుగ్రహమును పొందిన వారే అయినచో వారి సత్యమును గూర్చి మన వద్ద ఎలాంటి ఆధారము ఉండేది కాదు. నేడు ప్రపంచములో వీరందరు సత్యవంతులుగా గుర్తించ బడుచున్నారనగా, అది కూడ ఈ మహోన్నతమైన ప్రవక్త ఉపకారవే. **"అల్లాహుమ్మ సల్లె వ సల్లిమ్ వ బారిక్ అలైహి వ ఆలిహీ వ అస్‌హాబిహి అజ్‌మ ఈన్"**

చివరికి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు దుఆ చేయించిరి. దుఆ తరువాత హుజూర్ గారు అధ్యక్ష స్థానంలో తిరిగి ఆసీనులైరి. ఆ తరువాత ఖాదియాన్ వారు పద్యములు వినిపించగలరని అనుమతి నిచ్చిరి. హుజూర్ గారి అనుమతి వలన యువకులు, బాలలు, బాలికలు, వివిధ బృంధాలుగా ఏర్పడి పద్యాలు వినిపించిరి. పద్యములు వినిపించిన తరువాత హుజూర్ గారు లండన్ సభికులకు ఇప్పడు నమాజ్‌లు సల్పబడును. ఆ తరువాత భోజనం వడ్డించబడునని తెల్పిరి. మరల హుజూర్ గారు ఖాదియాన్ జల్సాలో పాల్గొన్న వారి సంఖ్య 14,242మంది అని తెల్పుచూ ఇండోనేషియా నుండి ఒక ప్రత్యేక చార్టడ్ విమానం ద్వారా ఖాదియాన్ జల్సాలో పాల్గొనుటకు అతిథులు వచ్చినట్లు, మరియు లండన్‌లో జల్సా కార్యక్రమములో పాల్గొన వారి సంఖ్య 5,230 మంది అని తెల్పిరి.

☆☆☆☆☆

ముహమ్మద్ రిజ్వాన్ సలీం, జమాఅత్ అహ్మదియ్య మేదన పాలేం, జిలా॥ పశ్చిమ గోదావరి గారికి తేది 26 డిసంబర్ 2016 న అల్లాహ్ తాలా కుమారుడిని అనుగ్రహించెను. హుజూర్ అన్వర్ గారు ఆ పసికందుకు ఆదిల్ సలీం అని నామకరణం చేసిరి. అల్లాహ్ తాలా ఆ బాలుడికి ఆయురారోగ్యములను ప్రసాధించు గాకా!. (ఆమీన్).

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz